సంపుటి : 10
సంచిక : 07
శనివారం
03 అక్టోబర్ 2026
పేజీలు : 12
వెల : 2/-

# విశ్వవాయిస్

10 YEARS CELEBRATING

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY.

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT

CERCULATED AT : • WEST GODAVARI • VISAKHAPATNAM • SRIKAKULAM • VIJAYANAGARAM • VIJAYAWADA • HYDERABAD • BANGLORE • CHENNAI, • DELHI • MUMBAI • TIRUPATHI • ANANTAPUR • GUNTUR • KADAPA • KHAMMAM • KARIMNAGAR • KURNOOL • NELLORE • NIZAMABAD • ONGOLE

E-PAPER





Contact For Ads:
7579339999


# నన్ను ఆంధ్రా బిడ్డగా భావించండి

**రిలయన్స్ ఇండస్ట్రీస్ ఈడీ అనంత్ అంబానీ రాష్ట్రానికి ఎలా సేవ చేయాలో చెప్పాలని సీఎంకు విజ్ఞప్తి**



**అన్నమయ్య, అక్టోబర్ 02, విశ్వం వాయిస్ న్యూస్ :** 'నన్ను ఆంధ్రా బిడ్డగా భావించండి. ఈ అందమైన రాష్ట్రానికి ఏ విధంగా సహాయపడగలనో మార్గదర్శనం చేయండి. ఈ రాష్ట్రానికి సేవ చేసే భాగ్యం కలిగించండి' అని ముఖ్యమంత్రి చంద్రబాబుకు రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడీ) అనంత్ అంబానీ విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రైతులతో కలసి ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ (ఐఎస్ఏ) ఏర్పాటు చేయడం రిలయన్స్‌కు గర్వకారణమన్నారు. తమపై ఎంతో నమ్మకం ఉంచి ఈ చారిత్రక ప్రాజెక్ట్‌లో భాగస్వాముల్ని చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. అన్నమయ్య జిల్లా మదనపల్లెలో శుక్రవారం హార్టికల్చర్ హబ్, ఐఎస్ఏల శంకుస్థాపన కార్యక్రమంలో అనంత్ అంబానీ మిగతా .. 2లో..



# అద్భుత ప్రస్థానానికి నాంది

- రాయలసీమ తలరాత మార్చే ఉద్యానహబ్ • త్వరలో ప్రపంచంలో ప్రతి మూలకూ మన ఉద్యాన ఉత్పత్తులు
- కేంద్ర సహకారంతోనే రూ.లక్ష కోట్ల ప్రాజెక్టు సాధ్యమైంది • రాయలసీమ బిడ్డగా ఇందుకు సంతోషిస్తున్నా
- అనంత్ అంబానీ.. ఇక ఆంధ్రప్రదేశ్ ముద్దుబిడ్డ • ఆయన ఐఎస్ఏ ఏర్పాటుకు ముందుకు రావడం ఆనందదాయకం
- గ్లోబల్ హార్టికల్చర్ హబ్, ఐఎస్ఏ శంకుస్థాపన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**అన్నమయ్య, అక్టోబర్ 02, విశ్వం వాయిస్ న్యూస్ :** కరవు సీమను సిరుల సీమగా తీర్చిదిద్దేలా.. రాయలసీమ తలరాత మార్చేలా రూ.లక్ష కోట్లతో ఉద్యానహబ్‌కు శ్రీకారం చుడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఈ రోజు (2026 అక్టోబరు 2) సీమ ప్రజల జీవితాలు మార్చే అద్భుతమైన ప్రస్థానానికి నాంది పలుకుతుందని చెప్పారు. గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ద్వారా రాయలసీమను ఫ్రూట్ బౌల్ ఆఫ్ వరల్డ్‌గా తయారు చేస్తామన్నారు. ఏ పంట అయినా పండించే సత్తా రాయలసీమ రైతుకు ఉందని గుర్తుచేశారు. ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లినా అది రాయలసీమలో ఫలానా రైతు పండించిన పండు అని చెప్పే రోజు త్వరలోనే రాబోతోందని ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం అన్నమయ్య జిల్లా మదనపల్లెలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ చేతుల మీదుగా రాయలసీమ హార్టికల్చర్ హబ్, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ (ఐఎస్ఏ)లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. 'సీమలో యాపిల్ నుంచి స్ట్రాబెర్రీ వరకు, అరటి నుంచి అవకాడో వరకు, కివి నుంచి ఖర్జూరం వరకు.. 20 రకాల పంటలు సాగుచేస్తున్నారు. ఇలా ఒకే ప్రాంతంలో ఎన్నో రకాల పండ్లు, కూరగాయలు, పూలు పండించే ప్రాంతం రాయలసీమ తప్ప మరేదీ లేదు. రాబోయే రోజుల్లో రాయలసీమ గ్లోబల్ హబ్‌గా తయారవుతుంది. నిర్మలా సీతారామన్ సహకారంతోనే సాకారం: దేశాన్ని శక్తిమంతమైన ఆర్థిక వ్యవస్థగా తయారు చేయాలని అనునిత్యం పనిచేసే వ్యక్తి నిర్మలా సీతారామన్. ఆమెను ఎప్పుడు కలిసినా రాయలసీమ రైతులు, కష్టాలు, కరవు, వలసల గురించి చెబుతుంటాను. ఆమె అర్థం చేసుకుని సమస్యకు పరిష్కారం చూపారు. రూ.లక్ష కోట్లతో గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు శ్రీకారం చుట్టామంటే.. నిర్మలా సీతారామన్ సహకారమే కారణం. కేంద్రం రూ.40 వేల కోట్లు పెట్టుబడిగా పెడుతోంది. ప్రైవేటు పెట్టుబడులు రూ.60 వేల కోట్లు వస్తాయి. 10 లక్షల మంది రైతు కుటుంబాలకు మిగతా .. 2లో..

డిసెంబరు 9న

# సెంట్రలైజ్డ్ కిచెన్లు ప్రారంభం

- సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడి
- రెండింటి నిర్మాణానికి రూ.9.17 కోట్ల విరాళం అందజేసిన రెండు సంస్థలు



**హైదరాబాద్, అక్టోబర్ 02, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు అల్పాహారం పథకం అమలుచేయాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. అందుకోసం రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్లను డిసెంబరు 9న ప్రారంభిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తాజాగా ప్రకటించారు. కిచెన్ల నిర్మాణ పనులను నవంబరు నెలాఖరులోపు పూర్తయ్యేలా చూడాలని, అన్నింటినీ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించాలని అధికారులను ఆదేశించారు. నాగర్‌కర్నూల్‌లో కమ్యూనిటీ కిచెన్ నిర్మాణానికి జున్నా సోలార్ సిస్టమ్స్ సంస్థ రూ.5.17 కోట్లు, వికారాబాద్‌లో కిచెన్ నిర్మాణానికి చైన్ ల్యాబ్స్ ఇండియా సంస్థ రూ.4 కోట్ల విరాళాన్ని ప్రకటించాయి. ఈ మేరకు శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో ఆ సంస్థల ప్రతినిధులు సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో హరే కృష్ణ ఫౌండేషన్‌తో ఒప్పందం కుదుర్చుకున్నారు. జున్నా సోలార్ సంస్థ సీఎండీ శేఖర్‌రెడ్డి, సీఈవో అనిల్‌బాబు, చైన్ ల్యాబ్ ఇండియా మిగతా .. 2లో..

రెండు ఎమ్మెల్సీ స్థానాలు

# గెలిచి తీరాలి

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి
ఖైరతాబాద్ ఉప ఎన్నిక కీలకమని వెల్లడి



**బర్కత్‌పుర, అక్టోబర్ 02, విశ్వం వాయిస్ న్యూస్ :** రానున్న రెండు ఎమ్మెల్సీ స్థానాలతో పాటు ఖైరతాబాద్ అసెంబ్లీ ఉప ఎన్నిక పార్టీకి అత్యంత కీలకమని.. గెలిచి తీరాల్సిందేనని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి భాజపా శ్రేణులకు స్పష్టం చేశారు. దీనికి గాను బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి నేతలందరూ ప్రజాక్షేత్రంలోనే పని చేయాలని సూచించారు. శుక్రవారం రాత్రి హైదరాబాద్ బర్కత్‌పురలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై నిర్వహించిన మిగతా .. 2లో..

విమానంపై దాడి ఎదుర్కొని ప్రయాణికులను కాపాడిన

# భారత పైలట్‌ను పరామర్శించిన ప్రధాని మోదీ

**అక్టోబర్ 02, విశ్వం వాయిస్ న్యూస్ :** దుబాయ్ నుండి ఇజ్రాయెల్ వైపు పయనిస్తున్న విమానం చోదక గదిలో ఊహించని హింసాత్మక ఘటన చోటుచేసుకుంది. విమాన సహచోదకుడు అకస్మాత్తుగా దాడికి పాల్పడి తీవ్రంగా గాయపరిచినప్పటికీ, భారతీయ ప్రధాన చోదకుడు కెప్టెన్ స్మిత్ మచ్చార్ ఎంతో వీరోచితంగా పోరాడారు. ఒళ్లంతా రక్తమోడుతున్నా, ఊపిరితిత్తులకు అమర్చిన ప్రాణవాయువు సహకారంతో ఏమాత్రం అధైర్యపడకుండా సమయ స్ఫూర్తితో వ్యవహరించి అనేకమంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడారు. ప్రస్తుతం ఐక్య అరబ్ ఎమిరేట్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయనను భారత ప్రధాని నరేంద్ర మోదీ వీడియో కాల్ ద్వారా పరామర్శించి ఆరోగ్యం గురించి



అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రధాని మోదీ, క్లిష్ట సమయంలో స్మిత్ చూపిన ధైర్యసాహసాలు, మిగతా .. 2లో..

# హైకోర్టు శాశ్వత న్యాయమూర్తులుగా ఐదుగురు

**నియామకానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదముద్ర సోమవారం ప్రమాణం**

**అమరావతి, అక్టోబర్ 02, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపీ హైకోర్టులో అదనపు న్యాయమూర్తులుగా పనిచేస్తున్న ఐదుగురికి శాశ్వత న్యాయమూర్తుల హోదా లభించింది. జస్టిస్ కుంచం మహేశ్వరరావు, జస్టిస్ తూట చంద్ర ధనశేఖర్ (టీసీడీ శేఖర్), జస్టిస్ చల్లా గుణరంజన్, జస్టిస్ అవధానం హరిహరనాథ శర్మ, డాక్టర్ జస్టిస్ యడవల్లి లక్ష్మణరావులను శాశ్వత న్యాయమూర్తులుగా నియామకానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదముద్ర వేశారు. ఈ మేరకు కేంద్ర న్యాయశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్.. వీరితో శాశ్వత న్యాయమూర్తులుగా సోమవారం హైకోర్టులో ప్రమాణం చేయించనున్నారు. అదనపు న్యాయమూర్తులుగా వీరి పదవీకాలం త్వరలో ముగియనుంది. ఈ నేపథ్యంలో శాశ్వత న్యాయమూర్తులుగా నియమించాలని కోరుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని కొలీజియం ఈ ఏడాది సెప్టెంబరు 23న కేంద్రానికి సిఫారసు చేసిన విషయం తెలిసిందే. దీంతో ఈ ఐదుగురినీ శాశ్వత న్యాయమూర్తులుగా నియమిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేశారు. జస్టిస్ కుంచం మహేశ్వరరావు, జస్టిస్ తూట చంద్ర ధనశేఖర్, జస్టిస్ చల్లా గుణరంజన్‌లు హైకోర్టు అదనపు న్యాయమూర్తులుగా 2024 అక్టోబరు 28న ప్రమాణం చేశారు. జస్టిస్ అవధానం హరిహరనాథ శర్మ, డాక్టర్ జస్టిస్ యడవల్లి లక్ష్మణరావు 2025 జనవరి 24న అదనపు న్యాయమూర్తులుగా ప్రమాణం చేసిన విషయం తెలిసిందే.

# 14న విచారణకు రండి..

**వివేకా హత్య కేసులో అవినాష్‌రెడ్డికి ఈడీ నోటీసులు**



**అమరావతి, అక్టోబర్ 02, విశ్వం వాయిస్ న్యూస్ :** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తు కీలక దశకు చేరింది. ఈ కేసులో మిగతా .. 2లో..

# ఎమ్మెల్సీ అనంతబాబుకు మరో ఎదురుదెబ్బ

**బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించిన రాజమండ్రి ప్రత్యేక కోర్టు**
**సాక్షులను బెదిరించారన్న ఆరోపణలతో గతంలోనే బెయిల్ రద్దు**
**ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్న అనంతబాబు**



**రాజమహేంద్రవరం, అక్టోబర్ 02, విశ్వం వాయిస్ న్యూస్ :** దళిత యువకుడు, తన డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న వైసీపీ ఎమ్మెల్సీ మిగతా .. 2లో..

# వైవిధ్యమే భారత్ ప్రత్యేకత

**ఆరెస్సెస్ అధినేత మోహన్ భాగవత్**



**ముంబయి, అక్టోబర్ 02, విశ్వం వాయిస్ న్యూస్ :** భాషలు, మతాలు, కులాలు, సంస్కృతుల్లో వైవిధ్యమే భారత ప్రత్యేకత అని ఆరెస్సెస్ అధినేత మోహన్ భాగవత్ అన్నారు. సంప్రదాయ జ్ఞానాన్ని ఆధునిక పురోగతితో సమన్వయం చేసి.. మెరుగైన ప్రపంచ నిర్మాణానికి భారత్ తన వంతు సహకారం అందించగలదని పేర్కొన్నారు. ముంబయిలోని ప్రభాదేవి ప్రాంతంలో శుక్రవారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భారతీయ సమాజం, సంప్రదాయాలపై యువతకు అవగాహన కల్పించడంతోపాటు.. ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుంచి లభించే జ్ఞానాన్ని సమాజ శ్రేయస్సుకు ఉపయోగించుకోవాలని భాగవత్ సూచించారు. కాలం, మిగతా .. 2లో..

యుద్ధం ముగింపునకు మోదీ వద్ద

# మంచి ఆలోచనలు : పుతిన్



**మాస్కో, అక్టోబర్ 02, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రధాని మోదీపై రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రశంసలు కురిపించారు. ఉక్రెయిన్‌తో యుద్ధం ముగింపు గురించి తరచూ తమపై ఒత్తిడి తెచ్చే ప్రపంచ నేతల్లో మోదీ ఒకరని పేర్కొన్నారు. మాస్కోలోని వాల్డాయ్ ఫోరంలో పుతిన్ మాట్లాడుతూ.. యుద్ధం విషయంలో పరస్పర ఆమోదయోగ్యమైన శాంతియుత పరిష్కారాలు సాధించడానికి ఆయన వద్ద మంచి ఆలోచనలు ఉన్నాయన్నారు. రష్యాతో స్నేహపూర్వక, వ్యక్తిగత సంబంధాలు ఉన్నప్పటికీ.. ఉక్రెయిన్‌లోని సంఘర్షణ విషయంలో తటస్థ వైఖరి అవలంబిస్తున్నారన్నారు. తనను కలిసినప్పుడల్లా యుద్ధం ఎప్పుడు ముగించబోతున్నారంటూ ప్రశ్నిస్తుంటారని పేర్కొన్నారు. ఈ విషయంలో మోదీ చేస్తున్న ప్రయత్నాలకు, నిరంతర మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు.

**భిన్నత్వంలో ఏకత్వం భారత్ గొప్పదనం..**

ఈ సందర్భంగా పుతిన్ భారత దేశ సాంస్కృతిక మిగతా .. 2లో..







(మొదటిపేజీ తరువాయి)

# నన్ను ఆంధ్రా బిడ్డగా భావించండి

ప్రసంగించారు. ఈ రోజు మనం ఉద్యాన హబ్‌కు, ఐఎస్ఏలకు మాత్రమే పునాదిరాళు వేయడం లేదు. గ్రామీణ వ్యాపారవేత్తల్ని తయారుచేయడానికి, బలమైన గ్రామాల్ని, మరింత సుస్థిర భారతదేశాన్ని నిర్మించేందుకు పునాదిరాళ్లు వేస్తున్నాం. ముఖ్యమంత్రి చంద్రబాబు పాతికేళ్ల క్రితం హైదరాబాద్‌కు ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ)ను తీసుకొచ్చారు. ఈ రోజు ఐఎస్ఏ రూపంలో రైతులకు వారి సొంత ఐఎస్‌బీని ఇస్తున్నారు. ఐఎస్ఏని ప్రపంచంలోనే మొదటి హైటెక్, ఆధునిక, ప్రపంచస్థాయి అగ్రికల్చర్ స్కూల్‌గా అభివృద్ధి చేస్తాం. వ్యూహాత్మక పెట్టుబడులు, డిజిటల్ సామర్థ్యాల పెంపు, సాంకేతిక అనుభవం, పారిశ్రామిక భాగస్వామ్యాలు నెలకొల్పడంలో ఆ సంస్థకు రిలయన్స్ పూర్తిగా సహకరిస్తుంది.

### ఆ బాధ్యత రిలయన్స్ తీసుకుంటుంది

రవీంద్రనాథ్ ఠాగూర్ 1919లో ఇదే మదనపల్లెలో జాతీయ గీతాన్ని బెంగాలీ నుంచి ఆంగ్లంలోకి 'ద మార్నింగ్ సాంగ్ ఆఫ్ ఇండియా'గా అనువదించారు. ఈ రోజు అదే మదనపల్లె.. దేశ రైతుల కోసం ఒక కొత్త ప్రభాత గీతాన్ని ఆలపిస్తోంది. మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రిల జయంతి రోజున ఐఎస్ఏకి అంకురార్పణ జరిగింది. శాస్త్రి 'జై జవాన్, జై కిసాన్' నినాదం ఇస్తే.. వాజ్‌పేయీ దానికి 'జై విజ్ఞాన్', నరేంద్ర మోదీ 'జై అనుసంధాన్' జోడించారు. ఐఎస్ఏ ఆ నాలుగింటి సమ్మేళనంగా నిలుస్తుంది. ఈ సంస్థను రైతుల గడపల వద్దకు తీసుకెళ్లే బాధ్యతను రిలయన్స్ జియో తీసుకుంటుంది. ఐఎస్ఏ శిక్షణ మాడ్యూళ్లను గ్రామాల్లో ఏర్పాటు చేసిన వర్చువల్ క్లాస్‌రూమ్‌ల ద్వారా వివిధ భాషల్లో, ఇంటరాక్టివ్ విధానంలో దేశంలోని లక్షల మంది రైతులకు చేరవేస్తుంది. చదువుకున్న గ్రామీణ యువత వ్యవసాయ విస్తరణ వర్కర్స్‌గా మారి ఈ విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంలో రైతులకు సహకరిస్తారు. ప్రత్యేక ప్లాట్‌ఫాం 'జియో కృషి' ద్వారా జామ్‌నగర్‌లో రైతులకు ఉపయోగపడే అనేక వినూత్న సాధనాలు అందుబాటులోకి తెచ్చాం. బయో ఇంధన అభివృద్ధికి అత్యంత అధునాతన పరిశోధన, అభివృద్ధి కేంద్రాన్ని నెలకొల్పాం. వాటిని ఐఎస్ఏతో అనుసంధానిస్తాం. మన అన్నదాతల్ని విద్యుత్ దాతలుగా మార్చేలా రిలయన్స్ గ్రీన్ ఎనర్జీ విభాగం ద్వారా కృషి చేస్తాం. భారతీయ యువత వ్యవసాయాన్ని వృత్తిగా స్వీకరించడాన్ని సగర్వంగా భావించేలా ఐఎస్ఏ చేస్తుంది. ఆధునిక సాంకేతికత రైతుల ఆదాయాన్ని పెంచుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అర్థం చేసుకున్నారు. ఆయన లక్ష్యానికి అనుగుణంగా ఐఎస్ఏ పనిచేస్తుంది.

### ముఖ్యమంత్రి చంద్రబాబుకు పాదాభివందనం చేస్తున్నఅనంత్ అంబానీ

### మొదట జంతు ప్రేమికుడిని

మొదట నేను జంతు ప్రేమికుడిని. ఆ తర్వాతే పారిశ్రామికవేత్తను. అత్యాధునిక విధానాల్లో పశుపోషణ మన గ్రామాల్లో నూతన సంపదను సృష్టిస్తుందని నమ్ముతాను. జామ్‌నగర్‌లోని వంతారాలో వన్యప్రాణుల సంరక్షణ, వెటర్నరీ సైన్సెస్‌కి సంబంధించి ప్రపంచంలోనే మొదటి గ్లోబల్ యూనివర్సిటీకి పునాదులు వేశాం. దానికీ, ఐఎస్ఏకి మధ్య సన్నిహిత సంబంధాలు ఏర్పాటు చేస్తాం.

### ఏపీలో రూ.లక్ష కోట్ల పెట్టుబడులు

ఆంధ్రప్రదేశ్‌లో రూ.లక్ష కోట్ల పెట్టుబడితో కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్‌ల ఏర్పాటుకు అవకాశమిచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు. వాటితో 3 లక్షల ఉద్యోగాలు, రాష్ట్రానికి రూ.60 వేల కోట్ల ఆదాయం వస్తాయి. రైతుల్ని ధనవంతులుగా చేయడమే మా లక్ష్యం. దాన్ని సాకారం చేసేందుకు రిలయన్స్ శక్తి సామర్థ్యాలన్నీ వినియోగిస్తాం. చంద్రబాబు ప్రభుత్వం అనుసరిస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం రాష్ట్రాన్ని పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చింది. 2024 జూన్ నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.14 లక్షల కోట్లకుపైగా పెట్టుబడులకు సంబంధించిన 388 మెగా ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. వాటితో 11 లక్షల ఉద్యోగాలు వస్తాయి. ఏపీ స్వర్ణాంధ్ర-2047 ప్రయాణంలో రిలయన్స్ భాగస్వామి కావడాన్ని గర్వకారణంగా భావిస్తున్నాం' అని అనంత్ అంబానీ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

# అద్భుత ప్రస్థానానికి నాంది

ప్రయోజనం కలుగుతుంది. అదనంగా రూ.లక్ష కోట్ల జీవీఏ లభిస్తుంది.

### రాయలసీమలో పండించిన ఉద్యాన ఉత్పత్తుల ప్రదర్శన

### వంతారాలా ఐఎస్ఏను అభివృద్ధి చేయాలి

రిలయన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనంత్ అంబానీ ఇకపై మనలో ఒకరు. మన ఆంధ్రప్రదేశ్ ముద్దుబిడ్డ. ఆయన గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో 3,500 ఎకరాల్లో 'వంతారా' పేరుతో ప్రపంచ ప్రసిద్ధ వన్యప్రాణి సంరక్షణ, పునరావాస కేంద్రం ఏర్పాటు చేసి మూగజీవాలకు నిస్వార్థ సేవ చేస్తున్నారు. తిరుమలలో ఉచితంగా విద్యుత్తు బస్సులు సమకూర్చారు. హైదరాబాద్‌లో ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ) ఏర్పాటు చేసినప్పుడు ధీరూబాయ్ అంబానీకి ఫోన్ చేసి అడిగాను. ఇప్పుడు అనంత్ అంబానీ ముందుకొచ్చి ఐఎస్ఏ ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉంది. అసాధారణ సహకారం అందిస్తున్న ముకేశ్ అంబానీ, అనంత్ అంబానీలకు ధన్యవాదాలు. ఐఎస్ఏ ఏర్పాటు ద్వారా రాయలసీమ ప్రజల తలసరి ఆదాయం దేశంలోనే అగ్రస్థానానికి చేరాలి. ఉద్యాన ఉత్పత్తుల్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలి. వ్యవసాయ సాంకేతికతను రైతుకు చేరువ చేయాలి. వంతారాలో ఎలాంటి అద్భుతం నిర్మించారో.. అదే స్థాయిలో ఇక్కడా వనరులు వెచ్చించి సాకారం చేయాలి.

### రాయలసీమ నీటి కష్టాలు తీరుస్తాం

రాయలసీమకు 30 ఏళ్ల క్రితమే ఇజ్రాయెల్ డ్రిప్ ఇరిగేషన్ టెక్నాలజీ తీసుకొచ్చాం. పంట కుంటలు, వాటర్‌షెడ్లు, చెక్ డ్యామ్‌లు, కాంటూరు కందకాలు నిర్మించాం. ఉద్యాన పంటల్ని ప్రోత్సహించాం. సీమ నీటి కష్టాలు తీర్చేందుకు ఎన్టీఆర్ చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులన్నీ ముందుకు తీసుకెళ్తున్నాం. హంద్రీ-నీవా ద్వారా మదనపల్లెకు నీరందించాం. కుప్పంలో పరమసముద్రం వరకు తీసుకెళ్లాం. హంద్రీ-నీవా ఫేజ్-2, గాలేరు-నగరి, వెలిగొండ ఫేజ్-2, పేరూరు లిఫ్ట్, మడకశిర బ్రాంచ్ కెనాల్ విస్తరణ, వేదవతి లిఫ్ట్, భైరవానితిప్ప, అప్పర్ పెన్నార్ ప్రాజెక్టు, మల్లెమడుగు, బాలాజీ సాగర్ ప్రాజెక్టుల్ని వచ్చే మూడేళ్లలో పూర్తి చేస్తాం.

### మన లక్ష్యం 'రాయలసీమ రైజింగ్'

వరల్డ్ క్లాస్ లాజిస్టిక్స్‌తో రాయలసీమను ప్రపంచానికి అనుసంధానిస్తాం. ప్రతి ఇంటికీ సోలార్, ప్రతి పొలంలో పంట, ప్రతి పంటకూ ధర, ప్రతి రైతు ఇంట్లో సంపద, ప్రతి గ్రామంలో సంతోషం, రాయలసీమ యువత భవిష్యత్తుకు తిరుగులేని అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలి. ఇదే మన రాయలసీమ రైజింగ్.

# సెంట్రలైజ్డ్ కిచెన్లు ప్రారంభం

ప్రతినిధి సమంత డే, వైస్ ప్రెసిడెంట్ బుగత సంతోష్‌కుమార్ తదితరులు విరాళాల చెక్కులను ముఖ్యమంత్రి చేతుల మీదుగా హరే కృష్ణ ఫౌండేషన్ ప్రతినిధులకు అందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, సీఎం కార్యాలయ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్, హరేకృష్ణ ఫౌండేషన్ ప్రతినిధి సత్య గౌర చంద్రదాస్ తదితరులు పాల్గొన్నారు.

### ఆహార అలవాట్లకు అనుగుణంగా అల్పాహారం ఉండాలి

ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, సెంట్రలైజ్డ్ కిచెన్లను విద్యార్థులు సందర్శించేలా చర్యలు తీసుకోవాలని అధికారులు, హరేకృష్ణ ఫౌండేషన్ ప్రతినిధులకు సూచించారు. ఆహార అలవాట్లు, వినియోగంలో ప్రాంతాల వారీగా వ్యత్యాసాలుంటాయని, అందుకు అనుగుణంగా అల్పాహారం మెనూ ఉండాలని మార్గదర్శనం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల శారీరక ఎదుగుదల, విద్యా పురోగతి వంటి అంశాలను ఎప్పటికప్పుడు గుర్తించే ఏర్పాట్లు చేయాలని, ఆహార పదార్థాల కేలరీలను లెక్కించడానికి యాప్‌లను ఉపయోగించాలని సూచించారు.

# రెండు ఎమ్మెల్సీ స్థానాలు గెలిచి తీరాలి

కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. యువతను మత్తు పదార్థాల నుంచి కాపాడేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'నషా ముక్త్ భారత్' కార్యక్రమంలో ప్రజలను భాగస్వాములు చేయాలని కోరారు. కేంద్ర మంత్రి అమిత్ షా ఈ నెల 4న బేగంపేట ఎయిర్‌పోర్టుకు రానున్నారని, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వాగతం పలకాలని కోరారు. భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్.గౌతంరావు తదితరులు మాట్లాడారు.

# వైవిధ్యమే భారత్ ప్రత్యేకత

పరిస్థితులకు అనుగుణంగా పదాలు, వ్యక్తీకరణలు మారినా.. అనేక తాత్విక భావనల అంతిమ సారాంశం ఒకటేనని పేర్కొన్నారు. ప్రపంచాన్ని, మన చుట్టూ ఉన్న పరిస్థితులను, మనం ఎలా జీవించాలన్న విషయాన్ని అర్థం చేసుకోవాలంటే శాశ్వత సత్యాన్ని గ్రహించాల్సిన అవసరం ఉందన్నారు. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించేందుకు యువతకు సరైన మార్గదర్శకత్వం అవసరమని భాగవత్ అన్నారు. చిన్న నిరాశకే కొందరు తీవ్రంగా కుంగిపోతున్నారని, కొందరు ప్రాణాలు తీసుకునే పరిస్థితులకు వెళ్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

# భారత పైలట్‌ను పరామర్శించిన ప్రధాని మోదీ

చాకచక్యం అత్యంత అభినందనీయమని కొనియాడారు. స్వంత ప్రాణాల కంటే ప్రయాణికుల భద్రతకే ప్రాధాన్యమిచ్చిన ఆయన వైఖరి దేశ ప్రజలందరికీ స్ఫూర్తిదాయకమని చెప్పారు. ఇతరులను రక్షించడం కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టే గొప్ప మనస్తత్వం భారతీయులదని చాటిచెప్పారని ప్రశంసించారు. ప్రధాని పరామర్శతో భావోద్వేగానికి గురైన స్మిత్, భయానక వాతావరణంలో తను హనుమాన్ చాలీసా స్మరిస్తూ ధైర్యాన్ని తెచ్చుకున్నానని వివరించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని రాయబార కార్యాలయం స్పష్టం చేసింది. విమానాన్ని విపత్తు నుండి రక్షించి ఎందరో ప్రాణాలను నిలిపిన స్మిత్ సాహసాన్ని అంతర్జాతీయ నాయకులు సైతం ప్రశంసల్లో ముంచెత్తుతున్నారు.

# 14న విచారణకు రండి..

నిందితులను కొద్దిరోజులుగా వరుసగా విచారిస్తున్న ఈడీ.. తాజాగా కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి నోటీసులు జారీ చేసింది. ఈ నెల 14న హైదరాబాద్‌లోని కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. వివేకా హత్యకు కీలక కుట్రదారులు వెచ్చించాలనుకున్న రూ.40 కోట్ల మూలాలు వెలికితీయటంపై దర్యాప్తు చేస్తున్న ఈడీ.. ఈ హత్యలో ప్రత్యక్షంగా పాల్గొన్నారనే అభియోగాలున్న నలుగురు నిందితులకు అడ్వాన్స్‌గా చెల్లించిన రూ.కోట్ల సొమ్ము ఎక్కడి నుంచి, ఎలా సమకూర్చుకున్నారనే కోణాల్లో ఆరా తీస్తోంది. కీలక కుట్రదారులు, నిందితులు, అనుమానితులు, తెర వెనుక సూత్రధారులు.. వివేకా హత్యకు కొన్ని నెలల ముందు, తర్వాత నిర్వహించిన ఆర్థిక లావాదేవీల్ని నిశితంగా పరిశీలిస్తోంది. ఈ క్రమంలో ఆగస్టులో వైఎస్ అవినాష్‌రెడ్డితో పాటు మిగతా నిందితుల నివాసాల్లోనూ సోదాలు చేసి, కొన్ని పత్రాలు స్వాధీనం చేసుకుంది. వాటి విశ్లేషణ పూర్తి చేయడంతో పాటు ఈ కేసులో నిందితులైన షేక్ దస్తగిరి, సునీల్‌యాదవ్, ఎర్ర గంగిరెడ్డి, ఉమాశంకర్‌రెడ్డిలను ఇటీవల వరుసగా విచారించింది. వివేకా హత్య కోసం ఎంత డబ్బు చెల్లిస్తామన్నారు? ఎంత అడ్వాన్స్ ఇచ్చారు? ఆ సొమ్ము ఏమైంది? హత్య తర్వాత మిగతా డబ్బు ఇచ్చారా? అనే అంశాలపై ప్రశ్నించి వివరాలు రాబట్టింది. వారి విచారణలో వెలుగులోకి వచ్చిన అంశాల ఆధారంగా అవినాష్‌రెడ్డిని ప్రశ్నించేందుకు ఈడీ సిద్ధమవుతోంది. ఈ క్రమంలోనే ఆయన్ను విచారణకు హాజరుకావాలని నోటీసులు జారీ చేసింది.

### సుపారీ వెనక మనీ లాండరింగ్..

"వివేకాను చంపేయ్. నువ్వు ఒక్కడివే కాదు, మేమూ నీతో వస్తాం. దీని వెనక వైఎస్ అవినాష్‌రెడ్డి, వైఎస్ భాస్కరరెడ్డి, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి వంటి పెద్ద రాజకీయ నాయకులున్నారు. ఈ హత్య చేస్తే శివశంకర్‌రెడ్డి రూ.40 కోట్లిస్తారు. అందులో రూ.5 కోట్లు నీకిస్తాను" అంటూ ఎర్ర గంగిరెడ్డి తనతో చెప్పారని ఈ కేసులో అప్రూవర్‌గా మారిన నిందితుడు దస్తగిరి గతంలో సీబీఐకి వాంగ్మూలమిచ్చారు. ఈ సుపారీ వెనక భారీ ఎత్తున మనీ లాండరింగ్ జరిగినట్లు ప్రాథమిక సమాచారం సేకరించిన ఈడీ.. మనీ లాండరింగ్ నిరోధక చట్టంలోని (పీఎంఎల్ఏ) సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. వివేకా హత్యకు సంబంధించి గతంలో సీబీఐ నమోదు చేసిన కేసులో అవినాష్‌రెడ్డి 8వ నిందితుడు. వివేకా హత్యకు కుట్ర పన్నటమే కాకుండా, హత్యానంతరం సాక్ష్యాలను ఆయన ధ్వంసం చేశారంటూ సీబీఐ అవినాష్‌రెడ్డిపై అభియోగాలు మోపింది. వివేకాతో అవినాష్‌రెడ్డి, ఆయన తండ్రి భాస్కరరెడ్డికి రాజకీయ విభేదాలు ఉండటంతో హత్య కుట్రకు తెరతీశారని అభియోగపత్రాల్లో పేర్కొంది. అవినాష్‌రెడ్డిని అప్పట్లో సీబీఐ పలుమార్లు విచారించింది. ఆయన్ను అరెస్టు చేయటానికి ప్రయత్నించి విఫలమైంది. చివరికి సాంకేతికంగా అరెస్టైనట్లు చూపింది. ఇప్పుడు ఈడీ విచారణలో ఈ కేసు ఏ మలుపు తిరుగుతుందో చూడాలి.

# ఎమ్మెల్సీ అనంతబాబుకు మరో ఎదురుదెబ్బ

అనంతబాబుకు కోర్టులో మరోసారి చుక్కెదురైంది. ఆయన దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్‌ను రాజమండ్రిలోని ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానం కొట్టివేసింది. దీంతో ఆయన విచారణ పూర్తయ్యే వరకు జైల్లోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. గతంలో సుప్రీంకోర్టు మంజూరు చేసిన బెయిల్‌పై బయట ఉన్న అనంతబాబు, కేసులోని కీలక సాక్షులను బెదిరించి, ప్రలోభ పెట్టారన్న ఆరోపణలపై మళ్లీ అరెస్ట్ అయ్యారు. బెయిల్ నిబంధనలను తీవ్రంగా ఉల్లంఘించారని నిర్ధారించిన ప్రత్యేక కోర్టు ఆయన బెయిల్‌ను రద్దు చేసింది. అప్పటి నుంచి ఆయన రాజమండ్రి సెంట్రల్ జైల్లో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. ఈ నేపథ్యంలోనే ఆయన మరోసారి బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేయగా, న్యాయస్థానం దానిని తిరస్కరించింది. తాజాగా జరిగిన విచారణలో, ఈ కేసులో కీలకమైన సీసీటీవీ ఫుటేజ్ వంటి ఎలక్ట్రానిక్ ఆధారాలను విచారణకు స్వీకరించేందుకు ప్రాసిక్యూషన్‌కు కోర్టు అనుమతి ఇచ్చింది. ప్రస్తుతం కోర్టు ఆదేశాలతో అనంతబాబు విచారణ పూర్తయ్యేంత వరకు జైల్లోనే ఉండనున్నారు.

# మంచి ఆలోచనలు : పుతిన్

వైవిధ్యం, ఐక్యతపై ప్రశంసలు కురిపించారు. '140 కోట్లకు పైగా జనాభా ఉన్న భారత్‌లో 60 కోట్ల మంది హిందీ మాట్లాడతారని.. మిగతావారు తమ సొంత భాషలను మాట్లాడతారని.. అయినప్పటికీ వారంతా ఎలాంటి భేదాలు లేకుండా కలిసి ఉంటారని మోదీ నాతో చెప్పారు. ఇది నిజంగా అద్భుతం. ఈ వైవిధ్యం ప్రపంచ దేశాలను ఆశ్చర్యపరుస్తోంది. భిన్నత్వంలో ఏకత్వం గురించి చెప్పడానికి భారత సంస్కృతిని ఉదాహరణగా చూపించవచ్చు' అని పేర్కొన్నారు.

### అదే జరిగితే అణ్వాయుధాలు ప్రయోగిస్తాం

ఐరోపా దేశాలపై దాడి చేసే ఉద్దేశం తమకు లేదని పుతిన్ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ విషయంలో ఉద్రిక్తతలను పెంచొద్దని ఆయా దేశాలను కోరారు. తమకు కీలకమైన కలినిన్‌గ్రాడ్ సహా ఇతర రష్యా భూభాగాలపై ఐరోపా దేశాలు ప్రత్యక్ష దాడి చేస్తే మాత్రం ఊరుకునేది లేదని.. అదే జరిగితే మా వద్ద ఉన్న అన్ని ఆయుధాలతో పాటు అణ్వాయుధాలనూ ప్రయోగిస్తాం" అని నాటో దేశాలను పుతిన్ హెచ్చరించారు.

# మీరు మా ఏపీ ముద్దుబిడ్డ"..

## అనంత్ అంబానీని ఆత్మీయ ఆలింగనం చేసుకున్న చంద్రబాబు



**అక్టోబర్ 02, విశ్వం వాయిస్ న్యూస్ :** "అనంత్ అంబానీ... మీరు ఆంధ్రప్రదేశ్ ముద్దుబిడ్డ" అంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనంత్ అంబానీని ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. అన్నమయ్య జిల్లా మదనపల్లెలో శుక్రవారం జరిగిన గ్లోబల్ హార్టికల్చర్ హబ్ శంకుస్థాపన కార్యక్రమంలో ఈ అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన అనంత్ అంబానీ ప్రసంగం అనంతరం, ముఖ్యమంత్రి స్వయంగా ఆయన వద్దకు వెళ్లి అభినందించి, ఆప్యాయంగా హత్తుకోవడం సభలో ఉన్నవారిని ఆకట్టుకుంది. అంతకుముందు, సభలో ప్రసంగించిన అనంత్ అంబానీ ఆంధ్రప్రదేశ్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. తనను ఆంధ్రప్రదేశ్ బిడ్డగా భావించాలని, రాష్ట్ర అభివృద్ధికి తాను ఏం చేయాలో మార్గనిర్దేశం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు. ఆయన ప్రసంగానికి సభికుల నుంచి విశేష స్పందన లభించింది. అనంత్ ప్రసంగం ముగియగానే కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ ఆయనను అభినందించారు. అనంతరం ప్రసంగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, అనంత్ అంబానీ మాటలపై స్పందించారు. "అనంత్ అంబానీని మన రాష్ట్ర ముద్దుబిడ్డగా భావిస్తున్నాం. రాష్ట్ర అభివృద్ధిలో రిలయన్స్ సంస్థ మరింతగా భాగస్వామి కావాలి" అని వేదికపై నుంచి ప్రకటించారు. మదనపల్లెలో ఏర్పాటు చేయనున్న గ్లోబల్ హార్టికల్చర్ హబ్, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, అనంత్ అంబానీ, మంత్రి నారా లోకేశ్ కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. సుమారు రూ.లక్ష కోట్ల అంచనా వ్యయంతో ఈ హబ్‌ను అభివృద్ధి చేయనున్నారు. ఇందులో రూ.40 వేల కోట్లు కేంద్ర ప్రభుత్వ సహకారంతో, మరో రూ.60 వేల కోట్లు ప్రైవేటు పెట్టుబడుల ద్వారా సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాయలసీమలో ఉద్యాన రంగం అభివృద్ధి, రైతుల ఆదాయం పెంపు, ఆధునిక సాగు విధానాలు, ఎగుమతుల ప్రోత్సాహానికి బాటలు పడతాయని ప్రభుత్వం వివరించింది. కార్యక్రమం అనంతరం ముఖ్య నేతలు మొక్కలు నాటారు. ఉద్యాన రంగానికి సంబంధించి ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. ఈ సమావేశంలో మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, బీసీ జనార్దన్ రెడ్డి, రాంప్రసాద్ రెడ్డి, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నాటి యువగళం హామీ.. నేడు గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా సాకారం!

'యువగళం' పాదయాత్ర హామీని నెరవేర్చిన కూటమి ప్రభుత్వం - రాయలసీమలో రూ. లక్ష కోట్లతో గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు శ్రీకారం

మదనపల్లె వేదికగా ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును ప్రారంభించిన సర్కార్ - 'సీడ్ టు షిప్‌మెంట్' విధానంలో ఉద్యాన రైతులకు పూర్తిస్థాయి చేయూత



**అక్టోబర్ 02, విశ్వం వాయిస్ న్యూస్ :** 'యువగళం' పాదయాత్ర సందర్భంగా నారా లోకేశ్ రాయలసీమ రైతాంగానికి ఇచ్చిన కీలక హామీ కార్యరూపం దాల్చింది. రూ.1 లక్ష కోట్ల భారీ ప్రణాళికతో రాయలసీమతో పాటు ఉమ్మడి ప్రకాశం జిల్లాను ప్రపంచ స్థాయి ఉద్యాన కేంద్రంగా మార్చే 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్' (జీహెచ్‌హెచ్)కు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మదనపల్లె వేదికగా ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును ప్రారంభించింది. ఈ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను దేశానికే కాక, ప్రపంచానికే 'ఫ్రూట్ బౌల్'గా తీర్చిదిద్దాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

### రూ. లక్ష కోట్లతో సమగ్ర ప్రణాళిక

గ్లోబల్ హార్టికల్చర్ హబ్ అభివృద్ధి కోసం రాబోయే మూడేళ్లలో ప్రభుత్వం రూ.40,352 కోట్లు ఖర్చు చేయనుంది. దీనికి అదనంగా, ప్రైవేట్ రంగం నుంచి మరో రూ.60,000 కోట్ల పెట్టుబడులను ఆకర్షించేలా కార్యాచరణ రూపొందించారు. సీడ్ టు షిప్‌మెంట్' విధానంలో విత్తనం వేసిన దగ్గర నుంచి పంటను ఎగుమతి చేసే వరకు ప్రతి దశలోనూ ఉద్యాన రైతులకు అండగా నిలవడమే ఈ హబ్ ముఖ్య ఉద్దేశం. ఇందులో భాగంగా సాగునీటి ప్రాజెక్టులు, డ్రిప్ ఇరిగేషన్, రహదారుల నిర్మాణం, కోల్డ్ స్టోరేజీలు, లాజిస్టిక్స్ వంటి మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వివిధ శాఖలతో సమీక్షలు జరపడంతో పాటు, కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరిపి ఈ ప్రాజెక్టుకు నిధులు సమకూర్చేలా ఒప్పించారు.

### పాదయాత్రలో చూసి.. మిషన్ రాయలసీమగా మార్చి..

గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నారా లోకేశ్ 'యువగళం' పేరుతో చరిత్రాత్మక పాదయాత్ర చేపట్టారు. రాయలసీమలో 124 రోజుల పాటు 1,587 కిలోమీటర్లు నడిచి, 44 నియోజకవర్గాల్లో పర్యటించారు. ఆ సమయంలో లక్షలాది మంది రైతులను నేరుగా కలిసి వారి కష్టాలను ప్రత్యక్షంగా చూశారు. వారి ఇబ్బందులు చూసి చలించిపోయిన లోకేశ్.. 2023 జూన్ 7న కడపలో 'మిషన్ రాయలసీమ'ను ప్రకటించారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరందిస్తామని భరోసా ఇచ్చారు. 90 శాతం సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ, ఫుడ్ ప్రాసెసింగ్, పల్పింగ్ యూనిట్ల ఏర్పాటు వంటి హామీలను ఆనాడు ఇచ్చారు.

# ఎడిటర్ వాయిస్

## వైసీపీ మేయర్ అభ్యర్థిగా మాజీ ఎంపీ?

వైసీపీ మళ్ళీ రాజకీయ సామాజిక ప్రయోగాలు చేయడానికి సిద్ధం అవుతోంది అంటున్నారు. పైగా ఇంకోసారి విశాఖ వంటి ప్రతిష్టాత్మకమైన మేయర్ సీటుకు మహిళా అభ్యర్థిని ప్రతిపాదిస్తోంది అని ఊహాగానాలు సాగుతున్నాయి. 2021లో అప్పటిదాకా ప్రచారంలో ఉన్న పేరు ఆ పార్టీ సీనియర్ నేత వంశీ క్రిష్ణ శ్రీనివాస్ అయితే లాస్ట్ మినిట్ లో అనూహ్యంగా మహిళా మేయర్ గా హరి వెంకటకుమారిని చేసి వైసీపీ అధినాయకత్వం షాక్ తినిపించింది. ఆ దెబ్బతోనే వంశీకృష్ణ తనకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చినా వైసీపీకి 2024 ఎన్నికల కంటే ముందు రాజీనామా చేసి రిటార్ట్ ఇచ్చారు. ఇదంతా ఫ్లాష్ బ్యాక్ అయితే ఇపుడు మరోసారి మహిళా అభ్యర్థిని మేయర్ సీటు కోసం పోటీ పెట్టాలని వైసీపీ చూస్తోంది అని అంటున్నారు.

రెండు విధాలుగా : అనకాపల్లికి చెందిన మాజీ ఎంపీ భీశెట్టి సత్యవతి పేరుని విశాఖ మేయర్ అభ్యర్థిగా వైసీపీ అధినాయకత్వం సీరియస్ గా పరిశీలిస్తోంది అని అంటున్నారు. ఆమె 2021లో అనకాపల్లి నుంచి ఎంపీ అయ్యారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన వారుగా ఉన్న ఆమె డాక్టర్ గా కూడా జనానికి దగ్గరగా ఉంటారు. సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు అని పేరు ఉంది. ఆమెకి కనుక మేయర్ అభ్యర్థిగా అవకాశం ఇస్తే అటు బీసీ వర్గాలు ఇటు మహిళా వర్గాల నుంచి ఆదరణ దక్కుతుందని వైసీపీ వ్యూహ రచన చేస్తోంది అని అంటున్నారు. పైగా గవర సామాజిక వర్గం మేయర్ రేసులో ఉంది. కూటమిలో టికెట్ కోసం ఆశావహులు చూస్తున్నారు. అక్కడ ఆ సామాజిక వర్గానికి చాన్స్ రాకపోతే తమ వైపు ఆ కులం ఓట్లు చాలా వరకూ టర్న్ అవుతాయన్న అంచనాలతో వైసీపీ ఈ పేరు పరిశీలన చేస్తోంది అని అంటున్నారు.

మాజీ ఎమ్మెల్యేలు సైతం : ఇక ముగ్గురు మాజీ ఎమ్మెల్యేల పేర్లు కూడా వైసీపీ షార్ట్ లిస్ట్ లో ఉన్నాయి. వాసుపల్లి గణేష్ కుమార్ మాజీ ఎమ్మెల్యేలలో ముందు వరసలో ఉన్నారు. అలాగే మరో మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ కుమార్ పెందుర్తి మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తి రెడ్డి పేరు కూడా పరిశీలనలో ఉంది. అయితే వైసీపీ అధినాయకత్వం ఈ మూడు పేర్లతో పాటు మాజీ ఎంపీ పేరుని తాను స్వయంగా పరిశీలించడంతో భీశెట్టి సత్యవతికి చాన్స్ ఇస్తారని అంటున్నారు. జీవీఎంసీ 120 వార్డుగా విస్తరించి ఉంది. అనకాపల్లి దాకా కార్పోరేషన్ పరిధి ఉంది. అక్కడ కూడా ఎక్కువ వార్డులు ఉన్నాయి. దాంతో అనకాపల్లికి చెందిన సత్యవతికి టికెట్ ఇస్తే ఆ వైపు నుంచి కూడా రాజకీయంగా లాభం చేకూరుతుందని వైసీపీ భావిస్తోంది అంటున్నారు.

మూడు చోట్ల ప్రభావం : ఇక ఉమ్మడి విశాఖ జిల్లాలో బలమైన సామాజిక వర్గంగా గవరలు ఉన్నారు. వారి ప్రభావం మూడు అసెంబ్లీ నియోజకవర్గాలలో ఉంటుంది. అనకాపల్లి, పెందుర్తి, విశాఖ పశ్చిమలో వారి సామాజిక వర్గం ఎక్కువగా ఉంది. దాంతో గట్టి పోటీ ఇవ్వడానికి వీలు అవుతుందని వైసీపీ లెక్క వేసుకుంటోంది అంటున్నారు. అయితే కూటమి నుంచి మేయర్ అభ్యర్థిని ప్రకటించాకే వైసీపీ తన వైపు నుంచి ట్రంప్ కార్డుని తీస్తుందని అంటున్నారు. అభ్యర్థి ఎవరు అయినా బీసీ కార్డుతోనే రంగంలోకి దిగాలన్నది వైసీపీ రాజకీయ వ్యూహంగా ఉంది అని అంటున్నారు.



ఎడిటర్ : కె.సునీల్‌కుమార్

# క్రైమ్ వాయిస్

## పథకం ప్రకారం గదికి రప్పించి.. ఆపై కడతేర్చి

**ఇన్‌స్టాలో పరిచయమైన స్నేహితుడి ఘాతుకం**

**మియాపూర్‌లో యువ వైద్యురాలు అనుమానాస్పద మృతి**



**మియాపూర్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన ఓ స్నేహితుడు.. యువ వైద్యురాలి కలల్ని చిదిమేశాడు. ఈ సంఘటన హైదరాబాద్‌లోని మియాపూర్‌లో శుక్రవారం వెలుగు చూసింది. ఇన్‌స్పెక్టర్ జయరాం తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి పట్టణం శాంతినగర్‌కు చెందిన భూమయ్యకు ముగ్గురు కుమార్తెలు. చదువుల్లో చురుగ్గా ఉండే రెండో కుమార్తె డాక్టర్ కె.సృజన (27) మహబూబ్‌నగర్‌లో ఎంబీబీఎస్ పూర్తిచేసి.. ప్రస్తుతం హనుమకొండలో పీజీ (పీడియాట్రిషన్) మొదటి సంవత్సరం చదువుతున్నారు. అక్కడే ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యురాలిగా పనిచేస్తున్నారు. కాగా, ఏడేళ్ల క్రితం ఇన్‌స్టాగ్రామ్ ద్వారా రవికుమార్ అనే యువకుడు ఆమెకు పరిచయమయ్యాడు. ఈ క్రమంలో అతనితో స్నేహం ఏర్పడింది. అయితే, కొద్దిరోజుల క్రితం రవికుమార్ ఆమె వద్ద బంగారు గొలుసు తీసుకున్నాడు. దానిని తిరిగిస్తానని వైద్యురాలిని హైదరాబాద్‌కు రమ్మన్నాడు. దీంతో గత నెల 30న సృజన హైదరాబాద్‌కు వచ్చింది. రోజులు గడుస్తున్నా హనుమకొండకు రాకపోవడంతో స్నేహితురాళ్లు పలుమార్లు ఫోన్ చేసినా.. స్పందనలేదు. దీంతో వారు ఆమె తండ్రికి సమాచారమివ్వడంతో హనుమకొండ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సెల్‌ఫోన్ సిగ్నల్ ఆధారంగా సృజన మియాపూర్ హఫీజ్‌పేటలో ఉన్నట్లు గుర్తించారు. పోలీసులు అక్కడికి వెళ్లి ఆరా తీయగా.. గతనెల 29న రవికుమార్ అక్కడ ఓ వసతిగృహంలో గది అద్దెకు తీసుకున్నట్లు నిర్వాహకులు చెప్పారు. ఆ గది తాళాలు తీసి చూడగా సృజన మృతదేహం కనిపించింది. దిండుతో ఊపిరాడకుండా చేసి హతమార్చి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. నిందితుడి ఫోన్ స్విచ్చాఫ్ కావటంతో పథకం ప్రకారమే ఆమెను గదికి రప్పించి హత్య చేసినట్లు అంచనాకు వచ్చారు. తండ్రి ఫిర్యాదుతో మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ కెమెరాల ఫుటేజీ ద్వారా నిందితుడి ఆనవాళ్లు సేకరిస్తున్నారు.

## రుషికొండ బీచ్‌లో ముగ్గురు విద్యార్థుల గల్లంతు



**ఒకరి మృతదేహం లభ్యం**

**విశాఖపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** విశాఖ నగరంలోని రుషికొండ సముద్ర తీరంలో శుక్రవారం ముగ్గురు విద్యార్థులు గల్లంతయ్యారు. వీరిలో ఒకరి మృతదేహాన్ని వెలికితీయగా, మరో ఇద్దరి ఆచూకీ లభించలేదు. మధురవాడ పరిధిలోని వాంబే కాలనీ, మల్లయ్యపాలెం గ్రామాలకు చెందిన పిల్లా ప్రశాంత్ (14), సబ్బవరపు నితీశ్ (14), సత్తరువు సూర్యప్రకాశ్ (14)లు వేర్వేరు పాఠశాలల్లో 9వ తరగతి చదువుతున్నారు. శుక్రవారం మధ్యాహ్నం మరో ముగ్గురు మిత్రులతో కలిసి రుషికొండ ఐటీహిల్స్ కూడలికి సమీపంలోని తీరానికి వచ్చారు. ఈత కొట్టేందుకు సముద్రంలోకి దిగారు. పెద్ద కెరటం రావడంతో ముగ్గురు విద్యార్థులు లోపలకు కొట్టుకుపోయారు. సాయంత్రం ప్రశాంత్ మృతదేహం మాత్రమే లభ్యమైంది. మిగిలిన ఇద్దరు విద్యార్థుల కోసం గాలించినా ఆచూకీ లభించలేదు.

## ‘చాట్ జీపీటీలో శోధించి విషప్రయోగం.. వాటిని కలిపింది సౌజన్యే’

**పథకం ప్రకారమే జగదీశ్వరరెడ్డి హత్య**

**పోలీసులు విచారిస్తున్న వేళ వెలుగులోకి మరికొన్ని అంశాలు**



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడకు చెందిన పంచాయతీరాజ్ ఏఈ నూకరాజు కుటుంబం ఆత్మహత్య, ఏఈ అల్లుడు జగదీశ్వరరెడ్డి హత్య కేసులో నిందితుడు సాధిక్‌ఖాన్‌ను కస్టడీకి తీసుకొని పోలీసులు విచారిస్తున్న వేళ మరికొన్ని అంశాలు వెలుగుచూశాయి. జగదీశ్వరరెడ్డిపై విష ప్రయోగానికి ముందు చాట్ జీపీటీలో సాధిక్ శోధించినట్లు తెలిసింది. తొలుత ఓ రసాయనాన్ని కొబ్బరి నీళ్లలో కలిపి ఇవ్వగా జగదీశ్వరరెడ్డి ఆరోగ్యం క్షీణించింది.. తర్వాతి ప్రయత్నంలో సైనేడ్‌ను ప్రొటీన్ పౌడర్‌లో కలిపి ఇవ్వడంతో ఆయన ప్రాణాలు కోల్పోయారు. ఈ రసాయనాల ప్రభావం, ఎంత పరిమాణంలో వినియోగించాలి, ఎందులో కలపాలో చాట్ జీపీటీ ద్వారా తెలుసుకున్నట్లు సమాచారం. శుక్రవారం విచారణలో పోలీసులు 70కి పైగా ప్రశ్నలు వేశారు. రూ.60 వేలు వెచ్చించి ఆ విషపదార్థాలను తానే తెప్పించానని, వాటిని ప్రయోగించింది మాత్రమే సౌజన్యేనని చెప్పినట్లు తెలిసింది. ఏడాదిన్నర కాలంగా సౌజన్యతో సాధిక్ సన్నిహితంగా మెలుగుతున్నాడని, అప్పటికే ఆమెకు భర్తతో ఉన్న గొడవలను అనుకూలంగా మార్చుకున్నట్లు తెలుస్తోంది. భర్తపై విష ప్రయోగం జరిపేలా ఆమెపై ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం. జగదీశ్వరరెడ్డి చనిపోయిన రెండు నెలలకు నిఖా చేసుకోవాలనుకున్నాడు. తాను ఈ ఏడాది చివరిలో ఉద్యోగ విరమణ చేస్తానని, అప్పటి వరకు పెళ్లి వద్దని నూకరాజు చెప్పారని తెలుస్తోంది. అంతవరకు వేచి చూస్తే వారి మనసు మారిపోయే అవకాశం ఉందని భావించిన నూకరాజు పెళ్లి కోసం ఒత్తిడి తెచ్చినట్లు.. ఆగస్టు 14న వారి నివాసానికి వెళ్లి ఘర్షణ పడి, జగదీశ్వరరెడ్డి హత్య వెనుక ఎవరున్నది బయటపెడతానని బెదిరించినట్లు సమాచారం. అనంతర పరిణామాలతో నూకరాజు కుటుంబం 16న గోదావరిలో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు స్పష్టమవుతోంది.






## కాకినాడ ట్రస్ట్ హాస్పిటల్ ఎదుట బాధితుల రోదన.. చర్యలకు డిమాండ్

**కాకినాడ, విశ్వం వాయిస్ సిటీ న్యూస్:** ప్రాణాలను కాపాడాల్సిన వైద్యశాలల్లో చికిత్స ఖర్చుల పేరుతో పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం పడుతోందంటూ తరచూ ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కాకినాడలోని ఓ ట్రస్ట్ హాస్పిటల్‌పై అమలాపురానికి చెందిన కడలి ఉషారాణి చేసిన ఆరోపణలు చర్చనీయాంశంగా మారాయి. తన భర్తకు మెరుగైన వైద్యం అందుతుందని నమ్మి ఆసుపత్రిలో చేర్పించామని, అయితే చివరకు ఆయన మృతి చెందడంతో పాటు భారీ మొత్తంలో బిల్లులు చెల్లించాల్సి వచ్చిందని ఆమె మీడియా ఎదుట కన్నీరుమున్నీరయ్యారు. అమలాపురం పరిసర ప్రాంతానికి చెందిన కడలి ప్రసాద్ కొంతకాలంగా కిడ్నీ సంబంధిత సమస్యతో బాధపడుతున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. తొలుత అమలాపురంలో, అనంతరం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందిన తర్వాత మరింత మెరుగైన వైద్యం కోసం కాకినాడలోని ట్రస్ట్ హాస్పిటల్‌ను ఆశ్రయించినట్లు తెలిపారు. ఆసుపత్రిలో చేర్పించే సమయంలో "రోగిని పూర్తిగా బాగుచేసి పంపిస్తాం" అని వైద్యులు, యాజమాన్యం భరోసా ఇచ్చారని ఉషారాణి పేర్కొన్నారు. అయితే చికిత్స కొనసాగుతున్న కొద్దీ భర్త ఆరోగ్య పరిస్థితి మెరుగుపడకపోగా మరింత విషమించిందని ఆమె ఆరోపించారు.

**'సాఫ్ట్‌వేర్ మారింది' అంటూ బిల్లుల వివరాల్లో జాప్యం**

ఐసీయూ, జనరల్ వార్డుల్లో చికిత్సకు సంబంధించి రోజువారీగా వేలాది రూపాయలు వసూలు చేశారని బాధితురాలు తెలిపారు. తాము చెల్లించాల్సిన బిల్లుల వివరాలను ఎప్పటికప్పుడు అడిగినప్పటికీ "సాఫ్ట్‌వేర్ మారింది.. సిస్టమ్ అప్‌డేట్ అవుతోంది" అంటూ వివరాలు ఇవ్వడంలో జాప్యం చేశారని ఆమె ఆరోపించారు. ఇప్పటికే సుమారు రూ.1.50 లక్షలు చెల్లించిన తర్వాత, డిశ్చార్జ్ సమయంలో మరో రూ.3 లక్షలకు పైగా చెల్లించాల్సిందిగా చెప్పారని ఆమె వాపోయారు. అయితే ఈ బిల్లులకు సంబంధించిన పూర్తి వివరాలు, చికిత్సకు సంబంధించిన ఖర్చులపై స్పష్టత ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు.

**అత్యవసర పరిస్థితిలోనూ నిర్లక్ష్యం చేశారంటూ ఆరోపణ**

భర్త ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమంగా మారి, నోటి నుంచి సొంగ కారడం, మాట పడిపోవడం వంటి లక్షణాలు కనిపించిన సమయంలో కూడా ఆసుపత్రి సిబ్బంది తగిన స్థాయిలో స్పందించలేదని ఉషారాణి ఆరోపించారు. "నీరసం వల్లే తిండి తినడం లేదు" అంటూ సమాధానం ఇచ్చారని, పరిస్థితి తీవ్రతను తమకు సరిగా వివరించలేదని ఆమె పేర్కొన్నారు.

**'దివ్యాంగ కుమార్తె భవిష్యత్తును పణంగా పెట్టి అప్పులు చేశాను'**

తన కుటుంబ పరిస్థితిని వివరిస్తూ ఉషారాణి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తనకు 14 ఏళ్ల దివ్యాంగ కుమార్తె ఉందని, ఆమె నడవలేని స్థితిలో ఉందని తెలిపారు. భర్త ప్రాణాలు దక్కుతాయనే ఆశతో రూ.7 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు అప్పులు చేసి చికిత్స కోసం ఖర్చు చేశానని చెప్పారు. "నా భర్త బతికితే చాలని అప్పులు చేసి డబ్బులు తెచ్చాను. చివరకు ఆయనను కాపాడుకోలేకపోయాను. ఇప్పుడు లక్షల రూపాయల బిల్లులు నా చేతిలో పెట్టారు. నా కుటుంబ పరిస్థితి ఏంటి?" అంటూ ఆమె కన్నీరుమున్నీరయ్యారు.

**విచారణ జరిపించాలని డిమాండ్**

ఈ ఘటనపై జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు స్పందించి సమగ్ర విచారణ జరిపించాలని బాధిత కుటుంబంతో పాటు ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఆసుపత్రి వసూలు చేసిన బిల్లులు, చికిత్సకు సంబంధించిన రికార్డులు, వైద్య సేవల వివరాలను పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరుతున్నారు. బాధిత కుటుంబం చేసిన ఆరోపణలపై సంబంధిత ఆసుపత్రి యాజమాన్యం వివరణ కూడా తీసుకుని, ఇరుపక్షాల వాదనలు పరిశీలించిన అనంతరం వాస్తవాలను నిర్ధారించాలని ప్రజలు కోరుతున్నారు. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

అప్కోస్ , ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని

## ఏఐటీయూసీ దండి యాత్ర

**కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలపై దశల వారీ పోరాటం : తాటిపాక మధు**

**ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్, సాంఘిక,బీసీ సంక్షేమశాఖ, మెడికల్, పంచాయితీ శాఖల కార్మికులు హాజరు**




**రాజమహేంద్రవరం, అక్టోబర్ 02, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖల లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు, అప్కోస్ కార్మికల జీతాలు మినిమం రూ 34 వేలు పెంచేవరకు పోరాటం ఆగదని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటిపాక మధు అన్నారు. శుక్రవారం ఉదయం గాంధీజీ జయంతి సందర్భంగా స్థానిక జాంపేట ఆజాద్ చౌక్ నుండి కార్మికుల దండి యాత్ర ప్రారంభమైంది అనంతరం జంపేట గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముందుగా తాటిపాక మధు మాట్లాడుతూ నేడు నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని కనీసం మనిషి బతకాలంటే మినిమం జీతం 34 వేలు ఉండాలని అలాంటిది కేవలం కొన్ని ప్రభుత్వ విభాగాల్లో 9 వేల కే పని చేస్తున్నారని ఆయన విమర్శించారు.అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను కొన్ని రాష్ట్రాలలో రెగ్యులర్ చేస్తున్నారని కనీసం ఏపీ లో ఊస్ లేదని అన్నారు రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ లో పని భారం పెరిగిందని కొత్త సిబ్బంది ఇవ్వడానికి మీనమేషాలు లెక్కిస్తున్నారని అన్నారు లేకుంటే పుష్కరాలను బహిష్కరిస్తామని అన్నారు. డెత్, రిక్షా కార్మికులు కు జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు సాంఘిక సంక్షేమశాఖ లో హాస్టల్స్ ఎత్తివేస్తున్నారని వందలాది మంది ఉద్యోగాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం రాజమండ్రి ఈ ఎస్ ఐ లో పోస్ట్ లు భర్తీ చేయాలని మధు కోరారు. మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పీవీవీ సుబ్బారావు మాట్లాడుతూ కార్మికుల శ్రమతోనే పట్టణాలు పరిశుభ్రంగా ఉంటున్నాయని, ప్రజల ఆరోగ్యం కోసం నిరంతరం పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు పెంచడానికి మాత్రం నిధులు లేవని చెప్పడం అన్యాయమని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతనం రూ 34 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎన్జీఓ మాజీ నాయకులు ఈఎస్ఐ రాజు మాట్లాడుతూ రీల్స్ చేసే ఇన్‌ఫ్లుయెన్సర్లకు వేల కోట్లు కేటాయించగలిగిన ప్రభుత్వానికి, ప్రజల ఆరోగ్యం కోసం కష్టపడుతున్న పారిశుద్ధ్య కార్మికుల జీతాలు పెంచడానికి డబ్బులు లేవా? అని ప్రశ్నించారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి అల్లం వెంకటేశ్వరావు, ఉపాధ్యక్షులు ధనాల దుర్గమ్మ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల పరిస్థితి దయనీయంగా మారిందని జీతాలు పెంచక, పర్మెంట్ చేయకుండా ప్రభుత్వం మొండి వైఖరి అవలంభిస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి అల్లం వెంకటేశ్వరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనాల దుర్గమ్మ, కోశాధికారి రెడ్డి రమణ, సిటీ ప్రధాన కార్యదర్శి కాకి శారద , జిల్లా ఆఫీస్ బేరర్స్ పోలమ్మ బంగారు గిరి గుడుపు గిరి దేవి తదితరులు పాల్గొన్నారు.




# బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు : మంత్రి సుభాష్



**రామచంద్రపురం, అక్టోబర్ 02, విశ్వం వాయిస్ న్యూస్ :** బాల కార్మికులతో వెట్టి చాకిరీ చేయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రజలంతా సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. రామచంద్రపురంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. దేశ భవిష్యత్తు నేటి చిన్నారులు, యువత చేతుల్లోనే ఉందని పేర్కొన్న మంత్రి, చదువుకోవాల్సిన వయసులో పిల్లలు కూలి పనులు చేస్తూ తమ బంగారు భవిష్యత్తును కోల్పోవడం అత్యంత బాధాకరమన్నారు. ఇటీవల ప్రకాశం జిల్లాకు చెందిన రాములు అనే బాలుడు ఆహారం కోసం బాండెడ్ లేబర్‌గా అవస్థలు పడుతున్న ఘటనను సామాజిక మాధ్యమాల్లో చూసి తీవ్రంగా కలచివేసిందని చెప్పారు. ఇలాంటి ఘటనలు రాష్ట్రంలో ఎక్కడా పునరావృతం కాకుండా కార్మిక శాఖ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. బాల కార్మికులుగా పనిచేస్తున్న పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు, వారితో వెట్టి చాకిరీ చేయిస్తున్న యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. ప్రజలు 104, 102, 108, ఫైర్ స్టేషన్ వంటి అత్యవసర సేవలకు సమాచారం అందించినట్లుగానే, బాల కార్మికులు ఎక్కడైనా పనిచేస్తున్నట్లు గుర్తిస్తే వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని మంత్రి కోరారు. బాల్యం నుంచే వెట్టి చాకిరీలో చిక్కుకున్న పిల్లలు విద్యకు దూరమై వివిధ సామాజిక సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందని, అందుకే ప్రతి చిన్నారికి విద్య అందేలా సమాజం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అన్నదానం, రక్తదానం ఎంత గొప్పవో.. విద్యాదానం అంతకంటే గొప్పది. బాల్యం పని కోసం కాదు.. చదువులు, ఆటలు, మంచి భవిష్యత్తు కోసం అని మంత్రి పేర్కొన్నారు. అనంతపురం, గూడూరు, విజయవాడ తదితర ప్రాంతాల్లో వెలుగులోకి వచ్చిన బాల కార్మిక ఘటనలను ఉదాహరణగా ప్రస్తావిస్తూ ప్రజల్లో మరింత చైతన్యం రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో భాగంగా కార్మిక శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ బుల్లి రాణి, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ టి. నాగలక్ష్మి, లేబర్ అధికారులు మనోజ్, సుధా మాధవి, శ్వేతా ప్రజ్ఞ, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి ఆలమూరు, తాళ్లపాలెం తాదితర ప్రాంతాలలోని ఇటుక బట్టీలలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో బాల కార్మికులను పనిలో పెట్టుకున్న ముగ్గురు యజమానులను గుర్తించి కేసులు నమోదు చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఇందులో రెండు బాల కార్మిక కేసులు, ఒక కౌమార దశ కార్మికుడికి సంబంధించిన కేసు ఉన్నట్లు తెలిపారు. సంబంధిత యజమానులకు నోటీసులు జారీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ కూడా నిరంతర తనిఖీలు నిర్వహిస్తూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేస్తోందని పేర్కొన్నారు. చిన్నారుల హక్కులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రభుత్వం చేపడుతున్న ఈ బృహత్తర కార్యక్రమానికి ప్రజలు పూర్తి సహకారం అందించాలని మంత్రి వాసంశెట్టి సుభాష్ విజ్ఞప్తి చేశారు.

## రామచంద్రపురంలో ఘనంగా జర్నలిస్టుల కోర్కెల దినోత్సవం

**రాష్ట్ర మంత్రి సుభాష్‌కు వినతి పత్రం అందజేసిన జర్నలిస్టులు**



**రామచంద్రపురం, అక్టోబర్ 02, విశ్వం వాయిస్ న్యూస్ :** గాంధీ జయంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా జర్నలిస్టుల కోర్కెల దినం గా పాటించాలని ఐజేయు ఇచ్చిన పిలుపుమేరకు ఏపీయూడబ్ల్యూజే జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రామచంద్రపురం లో జర్నలిస్టుల కోర్కెల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా రామచంద్రపురం లోని జర్నలిస్టులందరూ మంత్రి క్యాంప్ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి శుభాస్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి, జర్నలిస్టులకు భద్రత చట్టం చేయాలి, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి, ప్రమాద బీమా పథకాన్ని వర్తింప చేయాలి, జర్నలిస్టుల పిల్లలకు విద్య లో 50% రాయితీ అందించాలి,జర్నలిస్టులకు పింఛన్లు ఇవ్వాలి, జర్నలిస్టులకు రెండో విడత అక్రిడేషన్ కార్డులను వెంటనే మంజూరు చేయాలని తదితర డిమాండ్లతో కూడిన గంట పత్రాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ అందజేసి తమ డిమాండ్లను ప్రభుత్వ దిష్టి తీసుకెళ్ళి పరిష్కరించాలని కోరారు.. దీనిపై మంత్రి సుభాష్ స్పందిస్తూ జర్నలిస్టుల కోర్కెలను తీర్చడానికి పూర్తిగా సహకరిస్తానని హామీనిచ్చారు. తదనంతరం రామచంద్రపురం ఆర్ డి ఓ కార్యాలయానికి చేరుకున్న జర్నలిస్టులు.. ఆర్డీవో కార్యాలయం ఎదుట కొద్దిసేపు తమ డిమాండ్ల సాధన కై నినాదాలు చేశారు. అనంతరం జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి జర్నలిస్టుల డిమాండ్లను అమలు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని ఆర్డిఓ కార్యాలయం అధికారికి అందజేశారు. ఈ కార్యక్రమాలల్లో ఏపీయూడబ్ల్యూజే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి కాటే భీమశంకరం, రామచంద్రపురం నియోజవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు కే. కనక రత్నం, ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడుబోడపాటి వర ప్రసాద్, జిల్లా సంయుక్త కార్యదర్శి కురుపూడి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు గంపల పృద్వి రాజ్, సీనియర్ జర్నలిస్టు బి ప్రభాకర్, బిగ్ టివి భద్రరావు,గొడవర్తి రాయుడు, అనిల్, విజయ్,రాంప్రసాద్, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఆదివారపుపేటలో బిన్-బ్యాగ్ విధానంపై అవగాహన సదస్సు



**ఆదివారపుపేట, అక్టోబర్ 02, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం మండలం ఆదివారపుపేట గ్రామపంచాయతీలో పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ మరియు ప్రజలకు మెరుగైన జీవన విధానం కల్పించే నిమిత్తం గురువారం ఉదయం 10 గంటలకు బిన్-బ్యాగ్ సిస్టమ్‌పై డ్వాక్రా మహిళలు మరియు ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఈ వేదిక కార్యక్రమంలో డి.ఎల్.డి.ఓ అబ్రహం లింకన్, ఎం.పి.డి.ఓ కె. పద్మ జ్యోతి, డిప్యూటీ ఎం.పి.డి.ఓ ఎం. శివప్రసాద్, ఎం.ఎస్.జి.ఓ పి. వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎక్స్పోజర్ విజిట్‌లో భాగంగా మండలంలోని పంచాయతీ అభివృద్ధి అధికారులు, గ్రీన్ అంబాసిడర్లకు ఆదివారపుపేట గ్రామపంచాయతీలోని ఎస్.డబ్ల్యు.పి.సి షెడ్డు వద్ద బిన్-బ్యాగ్ విధానం, తడి చెత్త నుంచి వర్మీ కంపోస్ట్ తయారీ, మరియు స్వచ్ఛరథం ఉపయోగించుకుని పొడి చెత్త ద్వారా లాభాలు పొందే విధానంపై అవగాహన కల్పించి శిక్షణ అందించారు.

## చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను తక్షణమే తొలగించాలి

**వామపక్ష, హక్కుల, ప్రజా సంఘాల డిమాండ్**



**రామచంద్రపురం, అక్టోబర్ 02, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజ్యాంగబద్ధమైన ఎన్నికల వ్యవస్థను భ్రష్టు పట్టిస్తూ, ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తున్న కేంద్ర చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను పదవి నుంచి తక్షణమే తొలగించాలని సీపీఎం, సీపీఐ, సీపీఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ, వామపక్ష, హక్కుల, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు రామచంద్రపురం అంబేద్కర్ విగ్రహం నుండి మున్సిపల్ ఆఫీస్ వద్ద ఉన్న గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దడాల సుబ్బారావు, జిల్లా కన్వీనర్ కారం వెంకటేశ్వరరావు, సీపీఐ రాష్ట్ర సమితి నాయకులు కే. సత్తిబాబు, జిల్లా కార్యదర్శి డి. రాజేంద్రప్రసాద్, పీడీఎస్యూ రాష్ట్ర నాయకులు బి. సిద్దు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు వి. గోపాలరావు, సీఐటీయూ మండల కన్వీనర్ ఎం. దుర్గమ్మ, జిల్లా ఆఫీస్ బేరర్ మలక సుభాషిణి, అరుణోదయ రాష్ట్ర నాయకులు వి. భీమశంకరం, రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు జె. సత్తిబాబు తదితరులు మాట్లాడుతూ, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఏకపక్ష నిర్ణయాలు పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి తీవ్ర ప్రమాదకరంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. మిగిలిన ఇద్దరు ఎన్నికల కమిషనర్ల సూచనలను పరిగణనలోకి తీసుకోకుండా 'సర్' (ఎస్.ఐ.ఆర్) పేరుతో దాదాపు 13 కోట్ల ఓట్లను తొలగించారని మండిపడ్డారు. ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు పి. రాము, నూకల బలరాం, కే. రామకృష్ణ, జి. రాజు, అంబటి కృష్ణ, చింతా రాజారెడ్డి, మాచరావు, సూర్యకుమారి, వై. ఏసురాజు, బాబ్జి, వి. రాంబాబు, జహరా, దుర్గ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీని ఆదర్శంగా తీసుకోవాలి : యాట్ల నాగేశ్వరరావు



**రామచంద్రపురం, అక్టోబర్ 02, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రామచంద్రాపురం నియోజకవర్గం, ద్రాక్షారామలో మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బల్లమార్కెట్ సెంటర్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి నియోజకవర్గ ఎం.బి.సి సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆంగ్లేయుల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో మహాత్మా గాంధీ అగ్రగణ్యులని యాట్ల నాగేశ్వరరావు తెలిపారు. సహాయ నిరాకరణ, సత్యాగ్రహం, అహింసలను తన ఆయుధాలుగా మలచుకుని దేశాన్ని నడిపించారని గుర్తుచేశారు. కొల్లాయి కట్టి, చేతికర్ర పట్టి, నూలు వడికి, మురికివాడలు శుభ్రం చేస్తూ ఆచరణలో ఆదర్శంగా నిలిచారన్నారు. అన్ని మతాలు, వర్గాలు ఒక్కటేనని చాటిన ఆ మహనీయుని ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు మరియు సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

పొడగట్లపల్లిలో వీటి సూర్యనారాయణ, గంధం అన్నవరంలను

## పరామర్శించిన బండారు శ్రీనివాస్





**రావులపాలెం, అక్టోబర్ 02, విశ్వం వాయిస్ న్యూస్ :** రావులపాలెం మండలం పొడగట్లపల్లి గ్రామంలో జనసేన పార్టీ కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జి బండారు శ్రీనివాస్ ముందుగా మోకాలికి ఆపరేషన్ చేయించుకున్న వీటి సూర్యనారాయణ ను పలకరించి పరామర్శించి వారి ఆరోగ్యం గురించి మాట్లాడి తదుపరి జనసేన కార్యకర్త దాసిరెడ్డి నాగేంద్ర కుమార్తెలను ఆశీర్వదించి తదుపరి జనిపిరెడ్డి వారి పాలెం మాజీ ప్రెసిడెంట్ యాక్సిడెంట్ కుగురై ఇంటిదగ్గర రెస్ట్ తీసుకుంటున్న గంధం అన్నవరం ను పరామర్శించారు.

పొడగట్లపల్లిలో బండారు శ్రీనివాస్ ఆధ్వర్యంలో

## జనసేనలో చేరికలు



**రావులపాలెం, అక్టోబర్ 02, విశ్వం వాయిస్ న్యూస్ :** రావులపాలెం మండలం పొడగట్లపల్లి గ్రామంలో జనసేన పార్టీ కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జి బండారు శ్రీనివాస్ సమక్షంలో కొత్తగా జనసేన పార్టీలోకి వచ్చిన కార్యకర్తలు దాసిరెడ్డి నాగేంద్ర పాశం చింతారావు యాదవ్ లను కండువా వేసి సంతోషంగా జనసేన పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ప్రతి కార్యకర్త ప్రజలకు ఏ కష్టం వచ్చినా ముందుగా జనసేన కార్యకర్త అక్కడ ఉండాలని వారి కష్టాన్ని పంచుకోవాలని ప్రతి ఒక్కరిని కలుపుకు వెళ్లాలని ప్రజల సేవ కోసం మన పార్టీ ఉందని అందరూ పార్టీలో యాక్టివ్ గా పని చేయాలని కార్యకర్తలను ఉద్దేశించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో

## ఘనంగా గాంధీ, శాస్త్రి జయంతి వేడుకలు



**అమలాపురం, అక్టోబర్ 02, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీ మహేంద్ర మత్తే ఆధ్వర్యంలో శుక్రవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బంది ఇరువురు మహనీయుల దేశ సేవలను, ఆదర్శాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ మహాత్మా గాంధీ సత్యం, అహింసా సిద్ధాంతాలను ఆయుధాలుగా చేసుకుని దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించారని తెలిపారు. సత్యం, అహింస, శాంతి, సహనం, నైతిక విలువలకు గాంధీజీ ఇచ్చిన ప్రాధాన్యత నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తోందన్నారు. గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలకు నిస్వార్థంగా సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి సరళత, నిజాయితీ, క్రమశిక్షణ, దేశభక్తికి ప్రతీకగా నిలిచారని తెలిపారు. దేశం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో ప్రజల్లో ధైర్యం, ఐక్యతను నింపుతూ 'జై జవాన్--జై కిసాన్' అనే నినాదాన్ని అందించి, దేశ రక్షణలో సైనికుల, దేశాభివృద్ధిలో రైతుల పాత్రను చాటిచెప్పారని అన్నారు. శాస్త్రి నిరాడంబర జీవనం, ఉన్నత నైతిక విలువలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని దేశ, సమాజ అభివృద్ధికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని అదనపు ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ సుబ్బరాజు, ఆర్ఐలు కోటేశ్వరరావు, బ్రహ్మానందం, ఆర్‌యస్ఐలు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొని మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రికి ఘన నివాళులర్పించారు.

## గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నాం

**ముమ్మిడివరప్పాడులో 76 లక్షల రూపాయలతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్, సీసీ రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**



**రావులపాలెం, అక్టోబర్ 02, విశ్వం వాయిస్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కావలసిన అన్ని సౌకర్యాలను కల్పిస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. శుక్రవారం రావులపాలెం మండలం ముమ్మిడివరప్పాడు గ్రామంలో 15 వ ఆర్థిక సంఘం నిధులతో రూ.36 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్‌తో పాటు రూ. 40 లక్షల వ్యయంతో నిర్మించిన పలు సీసీ రహదారులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలేజ్ క్లినిక్ లతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. నూతనంగా నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ ద్వారా గ్రామ ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ కానున్నాయన్నారు. నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లతో గ్రామంలో రాకపోకలకు ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతంగా ఉంటుందన్నారు.

హోటళ్లు, టిఫిన్ సెంటర్ల యజమానులను

## బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్న ముఠా అరెస్ట్



**రామచంద్రపురం, అక్టోబర్ 02, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రాపురం మార్కెట్ సెంటర్ పరిధిలో చిన్న టిఫిన్ సెంటర్లు మరియు హోటళ్ల యజమానులను భయభ్రాంతులకు గురిచేసి బలవంతంగా వసూళ్లకు పాల్పడుతున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. కుడిపూడి అంజిబాబు అనే వ్యక్తి నడుపుతున్న టిఫిన్ సెంటర్‌కు అక్టోబర్ 1వ తేదీ ఉదయం వచ్చిన ఒక వ్యక్తి, సాయంత్రం వేళకు తిరిగి వచ్చి ఇడ్లీలు పాడైపోయాయని, తన కూతురు ఆసుపత్రిలో చేరిందని ఆరోపించారు. హోటల్‌లో గొడవ సృష్టించి కౌంటర్లు, ప్లేట్లు పగలగొట్టి సిబ్బందిని బెదిరించి యాభై వేల రూపాయలు డిమాండ్ చేయగా, నగదు మరియు ఫోన్‌పే ద్వారా మొత్తం ఇరవై మూడు వేల రూపాయలు వసూలు చేశారు. అదే రోజు రాత్రి పాత బస్ స్టాండ్ ప్రాంతంలోని మరో హోటల్‌కు వెళ్లి అక్కడ ఉన్న సిబ్బందిని దుర్భాషలాడారు. పోలీసుల దర్యాప్తులో భాగంగా జూలై 30వ తేదీన ఎల్ఐసీ సెంటర్‌లోని మరో ఫుడ్ స్టేషన్ వద్ద కూడా ఇదే తరహాలో మంత్రులు మరియు ఫుడ్ ఇన్స్పెక్టర్ల పేర్లు చెప్పి పదహారు వేల రూపాయలు వసూలు చేసినట్లు తేలింది. వీరే కాకుండా తోపుడు బండి వ్యాపారులను సైతం బెదిరించి మూడు వేల నుండి పది వేల రూపాయల వరకు వసూళ్లకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. నాగులచెరువు సురేష్, సంపర శేఖర్, గెద్దాడ రామకృష్ణలను నిందితులుగా గుర్తించి రామచంద్రాపురం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఫోన్‌పే లావాదేవీలు మరియు సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఇటువంటి బెదిరింపులకు ఎవరూ భయపడవద్దని, ఎవరికైనా ఇలాంటి అనుభవాలు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు కోరారు.

రామచంద్రాపురంలో సబ్ జైలు తనిఖీ,

## మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



**రామచంద్రపురం, అక్టోబర్ 02, విశ్వం వాయిస్ న్యూస్ :** మంచి స్వభావం మంచి పనులను కలిగిస్తుందని, చెడు స్వభావం చెడ్డ పనులు మరియు చెడ్డ ఆలోచనలను కలిగిస్తుందని, వాటి వల్ల సమాజంలో అనేక ఇబ్బందులు ఎదురవుతాయని, వాటి నుండి దూరంగా ఉంటూ సమాజంలో మంచి పౌరుడిగా బ్రతకాలని 13వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జి బి హెచ్ వి లక్ష్మీ కుమారి పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక సబ్ జైలును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జైలు వంటశాలను పరిశీలించి, అక్కడ తయారవుతున్న భోజన పదార్థాలను తనిఖీ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రిమాండ్ ఖైదీలతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కోర్టులో బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోలేని పేద రిమాండ్ ఖైదీలు ఎవరైనా ఉంటే, వారికి కోర్టు ద్వారా ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ జైలు సూపర్‌డెంట్ పి. సత్యనారాయణ, లోక్ అదాలత్ ప్యానల్ న్యాయవాదులు దొమ్మలపాటి సత్యనారాయణ, నందిక కళ్యాణి, లోక్ అదాలత్ సిబ్బంది సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

## మహాత్ముడి ఆశయాలే దేశ ప్రగతికి మార్గదర్శకం!

**సత్యం, అహింస సిద్ధాంతాలతో ప్రపంచానికి దిశానిర్దేశం చేసిన జాతిపిత!**



**రామచంద్రపురం, అక్టోబర్ 02, విశ్వం వాయిస్ న్యూస్ :** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రామచంద్రపురంలో గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురంలోని కుమ్మరవీధి, మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి మంత్రి సుభాష్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ ఏ.వి.ఆర్.ఆర్. రాజులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చల్లావారి వీధిలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటారు. తర్వాత మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి, అలాగే కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ కేవలం భారతదేశానికే కాకుండా ప్రపంచానికి సత్యం, అహింస, శాంతి సందేశాలను అందించిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు ఉండవల్లి శివ, ఉపాధ్యక్షులు చందమామ వాసు, గరికపాటి సూర్యనారాయణ, కంచుమర్తి బాబురావు, గొల్లపల్లి కృష్ణ, మట్టా దుర్గారావు, సలాది నాయుడు, మేడిశెట్టి సూర్యనారాయణ, కట్టా నాగేశ్వరరావు, సిరిగినీడి దుర్గాప్రసాద్, మార్ని సుబ్బారావు, అంపోలు సత్యనారాయణ, దుర్గారావు, మనోజ్, ఏలూరు ఏసుదాసు, పోలిశెట్టి పెదబాబు, గొల్ల శ్రీనివాస్, అడబాల చంద్రశేఖర్, వాసంశెట్టి చంద్రశేఖర్, దిగుమతి వీరబాబు, చింతాకుల ప్రకాష్, బల్ల లక్ష్మి, వజ్రపు రాజేశ్వరి, దొమ్మలపాటి విజయలక్ష్మి, పురెంకుల మంగతాయారు, కూటమి పార్టీ నాయకులు, మున్సిపల్ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీవాగ్దేవి పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు అవగాహన సమావేశం



**అమలాపురం, అక్టోబర్ 02, విశ్వం వాయిస్ న్యూస్ :** 10వ తరగతి విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపేందుకు వడ్డిగూడెంలోని శ్రీవాగ్దేవి పాఠశాల ప్రాంగణంలో ప్రముఖ తత్వవేత్త, ప్రవర్తనా నైపుణ్యాల శిక్షకుడు డా. సుదీర్ సాంద్రాతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఆకొండి పవన్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సుదీర్ సాంద్రా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు చదువులో ప్రతిభతో పాటు మంచి ప్రవర్తన, సామాజిక బాధ్యత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. నేటి సమాజంలో విద్యార్థులు సెల్‌ఫోన్‌లను అతిగా వినియోగించడం వల్ల వారి ఆలోచనా విధానం, భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)పై పూర్తిగా ఆధారపడకుండా మానవీయ విలువలు, మానవ మేధస్సుకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటిని ఎవరైనా పరిచయం చేస్తే ధైర్యంగా తిరస్కరించాలని తెలిపారు. తమ జీవితాన్ని నాశనం చేసుకునే హక్కును ఎవరికీ ఇవ్వకూడదని విద్యార్థులకు హితవు పలికారు. ఇంటిపేరు వారసత్వంగా వచ్చినప్పటికీ చదువు మాత్రమే ప్రతి విద్యార్థికి సమాజంలో ప్రత్యేక గౌరవాన్ని తీసుకువస్తుందని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు పాఠశాల డైరెక్టర్ పరసా భరత్, ప్రిన్సిపాల్ డా. ఎస్. శ్రీరామచంద్రమూర్తి, హెచ్ఎం పిచ్చిక సుబ్రహ్మణ్యం డా. సుదీర్ సాంద్రాను సత్కరించారు. కార్యక్రమానికి సహకరించిన ఆకొండి పవన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# గాంధీజీ ఆదర్శాలను ప్రతి ఒక్కరూ పాటించి సమాజాభివృద్ధికి కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్



**కాకినాడ, అక్టోబర్ 02, విశ్వం వాయిస్ న్యూస్ :** దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి పోరాడిన గాంధీజీ తో పాటు స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తు తెచ్చు కోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హరేంధిర ప్రసాద్ పిలుపు నిచ్చారు. అక్టోబర్ 02 గాంధీ జయంతి సందర్భంగా మరియు దేశ మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి ని పురస్కరించుకొని కలెక్టరేట్ లో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి, మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి చిత్ర పటానికి పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి పోరాడిన గాంధీజీతో పాటు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తు తెచ్చుకోవాలని కలెక్టర్ కోరారు. వారు సాధించి పెట్టిన స్వాతంత్ర్యాన్ని మనం ఏ విధంగా సద్వినియోగంచేసుకుంటున్నామనేది ప్రతి పౌరుడు ఆలోచించుకోవాలని తెలిపారు. మన రాష్ట్రం, మన దేశం ప్రపంచంలోనే ఉన్నత స్థాయికి ఎదగాలంటే క్రమశిక్షణతో కూడిన కృషి ఎంతో అవసరమని, స్వయంగా తన జీవితాన్నే ఆదర్శంగా మలచి క్రమశిక్షణ ను నేర్పిన మహానీయుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు. గాంధీజీ చూపిన సత్యం, అహింసా మార్గాలను అనుసరిస్తూ ఆదర్శ పౌరులుగా ప్రతి ఒక్కరూ రూపుదిద్దుకోవాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. మహాత్మా గాంధీ ఆశయాలను కేవలం స్మరించుకోవడమే కాకుండా రోజువారీ జీవితంలో ఆచరణలో పెట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. గాంధీజీ ఎప్పుడూ పరిసరాల పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చేవారని, తన మరుగుదొడ్లను తానె కడుక్కునేవారని గుర్తుచేశారు. సమాజ మార్పు కోసం ప్రతి ఒక్కరూ అలాంటి చిన్న చిన్న ప్రయత్నాలు చేయాలని కోరారు. దేశ ప్రధాని పిలుపు నిచ్చిన 'స్వచ్ఛత హీ సేవా', బహిరంగ మల విసర్జన రహిత ప్రాంతాలు గా తీర్చిదిద్దే 'స్వచ్ఛ భారత్ అభియాన్' కార్యక్రమంలో ప్రజలందరూభాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. మన కాకినాడ నగరాన్ని, గ్రామీణ ప్రాంతాలను అందంగా తీర్చిదిద్దుకోవడం మన చేతుల్లోనే ఉందన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ దేశ సేవకు, సమాజ శ్రేయస్సుకు మరియు తోటి సోదర సోదరీమణుల సంక్షేమానికి పునరంకితం కావాలని పిలుపునిస్తూ గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# జాతిపిత మహాత్మా గాంధీ జాతికే ఆదర్శ పౌరుడు : ఎమ్మెల్యే యనమల దివ్య




**కోటనందూరు, అక్టోబర్ 02, విశ్వం వాయిస్ న్యూస్ :** జాతి పిత మహాత్మ గాంధీ జాతికే ఆదర్శ పౌరుడని ప్రభుత్వ విఫ్ యనమల దివ్య అన్నారు.దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉన్న గాంధీ సత్రం ఛైర్మన్ కుండల రామకృష్ణ ఆధ్వర్యంలో గాంధీ సత్రంలో మహాత్మగాంధీ జయంతి వేడుకలు ఘనముగా జరిగినవి. పట్టణ టీడీపీ అధ్యక్షురాలు కుసుమంచి శోభారాణి అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విఫ్ యనమల దివ్య, అతిధులుగా మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు, సీనియర్ నేత యనమల రాజేష్ హాజరయ్యారు.తొలుత జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే యనమల దివ్య, మాజీ ఎమ్మెల్యే అశోక్ బాబు, యనమల రాజేష్, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు యినుగంటి సత్యనారాయణ,గాంధీ సత్రం చైర్మన్ కుండల రామకృష్ణ బీజేపీ నేత ఎన్ సిహెచ్ నారాయణాచార్యులు,వీర వనిత శ్రావణి సాయి,పరవాడ తాత బాబు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ప్రతి ఏడాది మాదిరిగానే ఈఏడాది కూడ గాంధీ జయంతిని పురస్కరించుకుని వస్త్ర దానం ఏర్పాటు చేసారు. ముందుగా పేదలకు వస్త్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే యనమల దివ్య అనంతరం మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబుతో కలిసి అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యనమల దివ్య మాట్లాడుతూ పూజ్య బాపూజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం స్థాపనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందన్నారు.ఆ లక్ష్య సాధనలో తుని నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు మౌళిక సదుపాయాలు కల్పించి పల్లె వికాసానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేతలు మోతుకూరి వెంకటేష్,మల్ల గణేష్, సూరంపూడి చంద్రశేఖర్,కుక్కడపు బాలాజీ, దంతులూరి శ్రీనివాసరాజు ధర్మకర్తల మండలి సభ్యులు కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర అవార్డు దక్కించుకున్న అప్పలరాజుపేట ఎంపీపీ స్కూలుకు

## అవార్డు స్వీకరించిన ప్రధానోపాధ్యాయుడు తమరాన దేవి వర ప్రసాద్



**కోటనందూరు, అక్టోబర్ 02, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా, కోటనందూరు మండలంలోని అప్పలరాజుపేట మండల ప్రజా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల పరిశుభ్రత, పచ్చదనం, ఆరోగ్యకరమైన వాతావరణ నిర్వహణలో విశిష్టతను చాటుతూ స్వచ్ఛ ఆంధ్ర అవార్డు–2026ను అందుకుంది. కాకినాడ స్మార్ట్ సిటీలో జరిగిన జిల్లా స్థాయి అవార్డుల ప్రదానోత్సవంలో కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎస్. హరేందర్ ప్రసాద్ చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తమరాన దేవి వర ప్రసాద్ అవార్డును స్వీకరించారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచడం, పచ్చని మొక్కలను సంరక్షించడం, విద్యార్థులకు పరిశుభ్రమైన మరియు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడం వంటి అంశాల్లో పాఠశాల బృందం చేస్తున్న కృషికి ఈ గుర్తింపు లభించింది. అవార్డు కార్యక్రమంలో గ్రామ విద్యావేత్త సుర్ల సింహాద్రి పాల్గొన్నారు. ఎస్ఎంసీ చైర్‌పర్సన్ బంగారు త్రిలక్ష్మి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందాన్ని అభినందిస్తూ ఈ అవార్డు తమకు ఎంతో గర్వకారణమని తెలిపారు. తెలుగుదేశం పార్టీ తుని నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సుర్ల సావిత్రి, గ్రామ పెద్దలు భీమిరెడ్డి అప్పలనాయుడు తదితరులు పాఠశాల బృందాన్ని అభినందించారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో

## గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు



**కాకినాడ, అక్టోబర్ 02, విశ్వం వాయిస్ న్యూస్ :** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి, మాజీ ప్రధానమంత్రి భారత రత్న లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్ ఆధ్వర్యం లో వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీబిందు మాధవ్ మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బంది ఇరువురు మహనీయుల దేశ సేవలను, వారి ఆదర్శాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ, సత్యం, అహింసా సిద్ధాంతాలను ఆయుధాలుగా చేసుకుని దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించారని తెలిపారు. సత్యం, అహింస, శాంతి, సహనం, నైతిక విలువలకు గాంధీజీ ఇచ్చిన ప్రాధాన్యత నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తోందన్నారు. గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలకు నిస్వార్థంగా సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి సరళత, నిజాయితీ, క్రమశిక్షణ, దేశభక్తికి ప్రతీకగా నిలిచారని ఎస్పీ తెలిపారు. దేశం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో ప్రజల్లో ధైర్యం, ఐక్యతను నింపుతూ జై జవాన్ జై కిసాన్ అనే నినాదాన్ని అందించి, దేశ రక్షణలో సైనికుల, దేశాభివృద్ధిలో రైతుల పాత్రను చాటి చెప్పారని అన్నారు. శాస్త్రి నిరాడంబర జీవనం, ఉన్నత నైతిక విలువలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయక మని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) డాక్టర్ మహంతి కిషోర్ కుమార్, ఎస్బి డీఎస్పీ కెవివి సత్యనారాయణ, ఏ ఆర్ డిఎస్పీ వి జి శ్రీహరి రావు, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొని మహనీయు లకు ఘనంగా నివాళులర్పించారు.

## శాంతి, అహింసా మార్గాలు దేశానికి ఆదర్శం : ఎమ్మెల్యే సత్య ప్రభ



**ఏలేశ్వరం, అక్టోబర్ 02, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ఏలేశ్వరం పట్టణం షిరిడి నగర్‌లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణ పార్టీ నాయకులు బోదిరెడ్డి గోపి మూది నారాయణస్వామి కూటమి శ్రేణులు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబి, హాజరైయ్యారు.ముందుగా మాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలవేసారు. అనంతరం వృద్ధులకు, మహిళలకు నాయకులు చేతులు మీదగా దుప్పట్లు పంపిణీ చేశారు. స్వాతంత్ర సాధనలో మహాత్మా గాంధీ పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు. మహాత్మా గాంధీజీ సూచించిన అహింస శాంతి, స్వచ్ఛత మార్గాల ద్వారా గ్రామాలు ప్రజా జీవితాలు అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు జ్యోతుల పెదబాబు,సొసైటీ అధ్యక్షులు పెంటకోట మోహన్, పూర కృష్ణ, గొల్లపూడి త్రిమూర్తులు వాగు రాజేష్, జొన్నాడ వీరబాబు, గట్టిం వెంకటరమణ, రుచి రమేష్, ఎండగూడి నాగబాబు, కోణాల వెంకటరమణ, పెంద్ర శ్రీను, వైభోగుల సుబ్బారావు, బస్సా ప్రసాద్, మైరాల కనకారావు, గంగిరెడ్ల మణికంఠ, తలపటి బుజ్జి, పతివాడ అఖిలేష్, సందువోలు సాయి రాజా, క్రరోతు గాంధీ, కోట్ల కృష్ణ, మాగాపు వీరబాబు, రాతిక్రింది సతీష్, పలువురు కూటమి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏలేశ్వరం మున్సిపాలిటీలో హేమ్ నిధులతో

## అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యప్రభ



**ఏలేశ్వరం, అక్టోబర్ 02, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ఏలేశ్వరం ఏలేశ్వరం మున్సిపాలిటీ పరిధిలో హేమ్ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మెడిశెట్టి బాబీ, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా దిబ్బలపాలెం రామాలయం నుంచి గొల్లల్లమెట్ట ఆర్అండ్‌బీ రహదారి వరకు సుమారు 850 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే శిరిడీ నగర్‌లోని గాంధీ విగ్రహం సమీపంలో సుమారు 150 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక నాయకులు సమక్షంలో శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ, ఏలేశ్వరం మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన అభివృద్ధి పనులను దశలవారీగా చేపడుతున్నామని పేర్కొన్నారు. 22 కోట్ల రూపాయల నిధులతో ఏలేశ్వరం పట్టణ ప్రజలకు రహదారి, త్రాగు నీరు, మౌలిక వసతులు అందించే దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ,పార్టీ అధ్యక్షులు మూది నారాయణ స్వామి, బొదిరెడ్డి గోపి, సొసైటీ అధ్యక్షులు పెంటకోట మోహన్,వాగు రాజేష్, ఎండగుడి నాగబాబు, రుచి రమేష్,కోణాల వెంకట రమణ, గట్టిం వెంకటరమణ మామిడి లలిత, వైబోగుల సుబ్బారావు , కరోతి గాంధీ, మాగాపు వీరబాబు, కోట్ల కృష్ణ, శంఖాన్ని బాబ్జీ, పెంద్ర శ్రీను, రాయుడు చిన్న, పతివాడ అఖిలేష్, మున్సిపల్ కమిషనర్ ఎన్ ప్రకాష్, తదితర అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయాలను ఆచరించాలి : ఉమ్మిడి వెంకట్రావు



**ఏలేశ్వరం, అక్టోబర్ 02, విశ్వం వాయిస్ న్యూస్ :** మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గం, సత్యం, దేశభక్తి, సేవా స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఉమ్మిడి వెంకట్రావు అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని మాజీ కేంద్రమంత్రి, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు ఎం.ఎం. పళ్లంరాజు ఆదేశాల మేరకు, కాకినాడ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మాదేపల్లి సత్యానందరావు సూచనలతో ఏలేశ్వరం టౌన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం షిరిడి నగర్‌లోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విగ్రహానికి పుష్పాలంకరణ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉమ్మిడి వెంకట్రావు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ పోషించిన పాత్ర చిరస్మరణీయమన్నారు. సత్యం, అహింసా సిద్ధాంతాలను ఆయుధాలుగా చేసుకుని బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా గాంధీజీ సాగించిన ఉద్యమం దేశ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందన్నారు. గాంధీజీ ఆశయాలను నేటి యువత తెలుసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా కాంగ్రెస్ క్రీడా విభాగం అధ్యక్షుడు రామకుర్తి సూర్యనారాయణ, కాకినాడ జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ దంతంశెట్టి చంద్రశేఖర్, ప్రత్తిపాడు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డిపట్ల సుబ్బరాజు, కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు ధోని వెంకటేశ్వర్లు, ఆలేటి అనిల్ కుమార్, కాలేపల్లి గంగబాబు, సీరం ఉమా, నగల రవణ, రొంగల బుచ్చిరాజు, రొంగల లక్ష్మి, గుత్తుల భ్రమరాంబిక, ఈసరపు ఆనంద్, పెద్దిరెడ్డి వీరబాబు, తారు వీరబాబు, బంగారు రాజేష్, సిరిపురపు నాని, మలిరెడ్డి కుసుమ, పేకేటి విజయ, గెద్ద లక్ష్మి, డి. దేవి, పలివెల శివరామకృష్ణ, వాస పూజిత, మాదాసు నాగమణి, కోడిగుడ్ల వెంకటలక్ష్మి, రాజనాల లావణ్య, తాటితూరి వీరలక్ష్మి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీసీలకు రిజర్వేషన్లు దక్కకుండా

## కుట్రలతో అడ్డుకుంటున్నారు : జ్యోతుల నవీన్ కుమార్



**కాకినాడ, అక్టోబర్ 02, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు దక్కకూడదనే కుట్రతోనే వైసీపీ (గొడ్డలి పార్టీ) నేతలు ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటున్నారని కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ధ్వజమెత్తారు. బడుగు బలహీనవర్గాలకు న్యాయం చేయాలన్న ఉద్దేశంతో అసెంబ్లీలో బీసీలకు 34% రిజర్వేషన్ ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుని జీవో నెం.105, 1065 జారీ చేస్తే.. వెంటనే కోర్టుకు వెళ్లి అడ్డుకున్నది ఆ పార్టీ నేతలేనని ఆయన మండిపడ్డారు. అసలు రాష్ట్రంలో ఎన్నికలు జరగకూడదని, ఒకవేళ జరిగినా బీసీలకు రిజర్వేషన్ దక్కకూడదనే కుట్రతోనే వాళ్లు ఇలా అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. గత వైసీపీ హయాంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 34% రిజర్వేషన్ ఇవ్వకపోవడం వల్ల ఏకంగా 16,800 మంది బీసీలు పదవులు కోల్పోయారని, ఇప్పుడు కూడా వారికి ఆ పదవులు రాకూడదన్న కుట్రతోనే సిగ్గులేకుండా కోర్టుకు వెళ్లి మరీ అడ్డుకుంటున్నారని విమర్శించారు. బీసీలకు 34% రిజర్వేషన్లు ఇస్తే ఎక్కడ వారి రాజకీయ ప్రాతినిధ్యం పెరుగుతుందో అన్న భయంతోనే న్యాయస్థానంలో పిటిషన్లు వేసి అడ్డుపడుతున్నారని, ఇది బీసీలకు చేస్తున్న తీరని ద్రోహమని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు అవకాశాలు, రాజకీయ ప్రాతినిధ్యం లేకుండా చేయాలనే అజెండాతోనే వారు ఈ విధంగా అడ్డుతగులుతున్నారని దుయ్యబట్టారు. ఒకపక్క ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బీసీ రిజర్వేషన్లను పునరుద్ధరించేందుకు అహర్నిశలు కృషి చేస్తుంటే, గొడ్డలి పార్టీ నేతలు మాత్రం ఇలా కుట్రలు చేస్తూ అడ్డుపడుతున్నారని తెలిపారు. వెనుకబడిన వర్గాలను కేవలం ఓటు బ్యాంకులుగా చూడాలనే కుట్రతోనే ఇలా అడ్డుకునే నీచ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.

**ఎంతమంది అడ్డుకున్నా వెనక్కి తగ్గేది లేదు..**

ప్రత్యర్థులు ఎన్ని రకాలుగా అడ్డుకునే ప్రయత్నం చేసినా.. హైకోర్టు తీర్పును గౌరవిస్తూనే, బీసీలకు న్యాయం జరిగేలా సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని ఆయన స్పష్టం చేశారు. న్యాయపరంగా ఉన్న ప్రతి అవకాశాన్ని ఉపయోగించి స్థానిక సంస్థల్లో 34% రిజర్వేషన్లు కల్పించాలన్న తమ సంకల్పం నెరవేరే వరకు పోరాడుతామన్నారు. సమాజంలో సగానికి పైగా ఉన్న బీసీల అభ్యున్నతి కోసం తాము ఇచ్చిన మాటపై ఎక్కడా వెనక్కి తగ్గబోమని తేల్చి చెప్పారు. నాలుగు దశాబ్దాల క్రితమే 1987లో 20%, 1995లో 34% రిజర్వేషన్లు కల్పించిన చరిత్ర తమదని, బీసీల రాజకీయ సాధికారత అనేది టీడీపీ డీఎన్ఏ లోనే ఉందని నవీన్ కుమార్ ఉద్ఘాటించారు.

గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య స్థాపనకు

## అందరూ సహకరించాలి : ఎంపీడీవో వెంకటనారాయణ



**కోటనందూరు, అక్టోబర్ 02, విశ్వం వాయిస్ న్యూస్ :** గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్య స్థాపనకు అందరూ సహకరించాలని ఎంపీడీవో పి వెంకట్ నారాయణ అన్నారు. కాకినాడ జిల్లా కోటనందూరులో వికసిత భారత్ జి రామ్ జి సభ పంచాయితీ సెక్రటరీ సాంబశివరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదటిగా మహాత్మా గాంధీ 157 వ జయంతి ని పురస్కరించుకొని గాంధీ చిత్రపటానికి మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎంపీడీవో వెంకటనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సభలో వివిధ ప్రభుత్వ శాఖల పనితీరును ఆయా అధికారుల ద్వారా ప్రజలకు తెలియజేయగా ప్రజల నుండి వచ్చిన సమస్యలపై ఆయన స్పందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ పి వి వి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామంలో రి సర్వే జరుగుతుందని రైతులు తమ రికార్డులు చూపించి రీ సర్వేయర్ బాధ్యతగా చేయించుకోవాలని ఈ కార్యక్రమానికి అందరూ సహకరించాలని తెలియజేశారు. ఎంపీడీవో వెంకటనారాయణ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలంటే ఇంటి పనులు సకాలంలో చెల్లించాలని పన్నుల ద్వారా మరియు ప్రభుత్వ నుండి వచ్చే నిధులతో అభివృద్ధి చేయడానికి అవకాశాలు ఉంటాయని గ్రామంలో త్రాగునీరు వీధిలైట్లు పారిశుద్ధ్యం డ్రైన్ సమస్యలు ఆయా పనుల ప్రాధాన్యతను బట్టి పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ డాక్టర్ వెలగా వెంకటకృష్ణారావు, జనసేన నాయకుడు అంకారెడ్డి రాజశేషు, తెలుగుదేశం పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు గంటా అమ్మాజీ, గ్రామ టిడిపి ప్రెసిడెంట్ అంకారెడ్డి వెంకట సత్య నారాయణ, జనసేన గ్రామ ప్రెసిడెంట్ అల్లు రాజబాబు, సచివాలయ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సర్వేర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశాలు, హెల్త్ సూపర్వైజర్లు, డిజిటల్ అసిస్టెంట్లు, అగ్రికల్చరల్ అసిస్టెంట్లు, గ్రామ మహిళా పోలీసులు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

### పోలీస్ సిబ్బంది అభినందించిన పోలీస్ ఉన్నతాధికారులు



**కోటనందూరు, అక్టోబర్ 02, విశ్వం వాయిస్ న్యూస్ :** గత నెల 23వ తేదీని తప్పిపోయిన 12 సంవత్సరంలో బాలుడును కోటనందూరు పోలీసులు వ్యక్తికి వారి తల్లిదండ్రులకు అప్పగించారని ఎస్సై టి.రామకృష్ణ తెలియజేశారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం కోటనందూరు మండలం, కోటనందూరు గ్రామం, భద్రంపేటకు చెందిన మామిడి ఉపేంద్ర, వయస్సు 12 సంవత్సరాలు, ది. 23.09.2026 ఉదయం సుమారు 10:00 గంటలకు ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో, అతని తల్లి మామిడి మాధవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోటనందూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందన్నారు. బాలుడు ఇంటి నుండి వెళ్లిన అనంతరం కుటుంబ సభ్యులు బంధువుల ఇళ్లలో, తుని రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ మరియు పరిసర ప్రాంతాలలో వెతికినప్పటికీ ఆచూకీ లభించలేదనీ. అదే రోజు రాత్రి బాలుడు హైదరాబాద్‌లోని కూకట్పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ ప్రాంతం నుండి ఇతర వ్యక్తి మొబైల్ ఫోన్ ద్వారా తన బంధువులతో మాట్లాడినట్లు సమాచారం అందడంతో, దర్యాప్తును హైదరాబాద్ వైపు కేంద్రీకరించామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి బాలుడి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టామని బాలుడు ఉపయోగించిన ఫోన్ వివరాలు, అందుబాటులో ఉన్న సమాచారం మరియు హైదరాబాద్ ప్రాంతానికి సంబంధించిన ఆధారాలను పరిశీలిస్తూ, కోటనందూరు పోలీస్ స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ కానిస్టేబుల్ లను ప్రత్యేకంగా హైదరాబాద్‌కు పంపించడం జరిగిందని, పోలీసుల నిరంతర ప్రయత్నాల ఫలితంగా, ది. 01.10.2026 సాయంత్రం సుమారు 04:00 గంటలకు, హైదరాబాద్ నగరంలోని కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బాలుడు మామిడి ఉపేంద్రను సురక్షితంగా గుర్తించడం జరిగిందని. అనంతరం బాలుడిని కోటనందూరు తీసుకువచ్చి, అతని నుండి అవసరమైన వివరాలు తెలుసుకుని, అన్ని విధానాలు పూర్తి చేసిన తరువాత తల్లిదండ్రులకు క్షేమంగా అప్పగించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా బాలుడి ఆచూకీ కోసం కృషి చేసిన కోటనందూరు ఎస్ఐ టి రామకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ కానిస్టేబుల్ లను మరియు సహకరించిన పోలీస్ సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించినట్లు తెలియజేశారు. తప్పిపోయిన బాలుడిని త్వరితగతిన గుర్తించి తల్లిదండ్రుల వద్దకు క్షేమంగా చేర్చడంలో సహకరించిన ప్రజలకు మరియు సంబంధిత పోలీస్ సిబ్బందికి కోటనందూరు పోలీసులు కృతజ్ఞతలు తెలియజేశారు.

అహింసా మార్గం ద్వారా పోరాడి

## స్వాతంత్రాన్ని సాధించిన మహనీయుడు మహాత్మా గాంధీ

### పోలీస్ స్టేషన్లో జరిగిన మహాత్మా గాంధీ జయంతి వేడుకలలో ఎస్సై టి.రామకృష్ణ



**కోటనందూరు, అక్టోబర్ 02, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా కోటనందూరు పోలీస్ స్టేషన్ ఆవరణలో మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలను గురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై టి రామకృష్ణ సిబ్బందితో కలిసి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై టి.రామకృష్ణ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో అహింసా మార్గంలో పోరాడి ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిన మహనీయుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు. ఆయన బోధించిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. గాంధీజీ కన్న కలలైన స్వచ్ఛ భారత్ సాధనకు స్థానిక ప్రజలు, పోలీసులు అందరి సహకారం ఉండాలని అన్నారు.





స్థానిక సంస్థల ఎన్నికల్లో

# గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుదాం : ఎమ్మెల్యే బత్తుల



**సీతానగరం, అక్టోబర్ 02, విశ్వం వాయిస్ న్యూస్ :** సీతానగరం మండలం, చిన్నకొండేపూడి గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలతో రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో బత్తుల వెంకటలక్ష్మి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 100% స్ట్రైక్ రేట్‌తో కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ఇప్పటినుంచే కృషి చేయాలని పిలుపునిచ్చారు. గత వైసిపి ప్రభుత్వం కంటే పది రెట్లు ఎక్కువ అభివృద్ధి కార్యక్రమాలను ఈ రెండేళ్ల వ్యవధిలోనే చేసి చూపించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు అభివృద్ధి పనులు మరియు రూ. 1.46 లక్షల కోట్లతో అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు స్పష్టంగా అర్థమయ్యేలా వివరించాలని కోరారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమి పార్టీలు పూర్తి సమన్వయంతో పనిచేస్తూ ప్రతి అభ్యర్థి బలోపేతానికి కృషి చేయాలన్నారు. కార్యకర్తలే సైనికుల్లా నిలబడి స్థానిక ఎన్నికల్లో విజయం సాధించాలని స్పష్టం చేశారు. గ్రామాల్లో మరింత వేగంగా అభివృద్ధి పనులు జరగాలంటే కూటమి అభ్యర్థుల గెలుపు అత్యంత ఆవశ్యకమని, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ ఫలాలను ప్రతి ఇంటికీ చేరువ చేసేలా కార్యక్రమాలు రూపొందించాలని దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో బత్తుల వెంకటలక్ష్మిమాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో నిలబడే ప్రతి కూటమి అభ్యర్థి విజయం కోసం తాను స్వయంగా ప్రతి గ్రామం, ప్రతి ఇల్లు తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తానని, కూటమి విజయం కోసం కార్యకర్తలతో కలిసి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీతానగరం మండల కూటమి ముఖ్య నాయకులు, జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక చిన్నకొండేపూడి గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

జనసేన నాయకుల ఆధ్వర్యంలో

# ఘనంగా 157వ గాంధీ జయంతి వేడుకలు



**కోరుకొండ, అక్టోబర్ 02, విశ్వం వాయిస్ న్యూస్ :** జాతిపిత మహాత్మాగాంధీ 157వ జయంతి వేడుకలను కోరుకొండ మండలంలోని పలు గ్రామాల్లోని సచివాలయాల్లో ఘనంగా నిర్వహించారు. బూరుగుపూడి గేటు వద్ద ఉన్న తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో తెదేపా జిల్లా అధ్యక్షులు బొడ్డు వెంకటరమణ చౌదరి తదితరులు జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు, వేసి ఘనంగా నివాళులర్పించారు. కోరుకొండ, గాదరాడ, నర్సాపురం, బూరుగుపూడి, పశ్చిమ గోనగూడెం తదితర గ్రామాలలో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కోరుకొండ ఆర్టిసి కాంప్లెక్స్ వద్ద గాంధీ విగ్రహానికి పలువురు ఎన్డీఏ నాయకులు పూలమాలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు జాతిపిత మహాత్మాగాంధీ సేవను కొనియాడుతూ యువత గాంధీ ఆదర్శాలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు అడ్డాల శ్రీను, అడపా శ్రీనివాస్, మేడిశెట్టి శివరాం, యర్రంశెట్టి పోలారావు, ముక్క రాంబాబు, జన సైనికులు, ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీకి వినతిపత్రం అందజేసిన మండల వీఆర్‌ఏలు

ఎనిమిదేళ్లుగా రూ.10,500కే పరిమితమైన వేతనం - న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని నిరసన



**రాయవరం, అక్టోబర్ 02, విశ్వం వాయిస్ న్యూస్ :** తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రాయవరం మండల గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్‌ఏలు) చేపట్టిన సహాయ నిరాకరణ నిరవధిక సమ్మె శుక్రవారంతో 17వ రోజుకు చేరుకుంది. గాంధీ జయంతిని పురస్కరించుకుని వీఆర్‌ఏలు మహాత్మా గాంధీ విగ్రహానికి తమ న్యాయపరమైన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం గాంధీజీ విగ్రహం వద్ద నుంచి సమ్మె శిబిరం వరకు నినాదాలు చేస్తూ ర్యాలీగా చేరుకుని నిరసన కొనసాగించారు. ఈ సందర్భంగా వీఆర్‌ఏలు మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చారని, అయితే ఆంధ్రప్రదేశ్‌లోని వీఆర్‌ఏలకు మాత్రం నేటికీ ఆర్థిక స్వాతంత్ర్యం లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎనిమిదేళ్లుగా తమ వేతనం రూ.10,500 వద్దే నిలిచిపోయిందని, ఒక్క రూపాయి కూడా పెరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ వేతనాలను పెంచి, న్యాయమైన డిమాండ్లను పరిష్కరించినప్పుడే తమకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు భావిస్తామని పేర్కొన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం తమ సమస్యలపై స్పందించి, న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి, ఆర్థిక ఇబ్బందులతో ఆందోళన చెందుతున్న తమ కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

కోరుకొండలో 17వ రోజుకు చేరుకున్న

# వీఆర్‌ఏల రిలే దీక్షలు



**కోరుకొండ, అక్టోబర్ 02, విశ్వం వాయిస్ న్యూస్ :** కోరుకొండ మండలంలో వీఆర్‌ఏల తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేస్తున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారం నాటికి 17వ రోజుకు చేరుకున్నాయి. శుక్రవారం కోరుకొండ మండలంలోని వీఆర్‌ఏలు అందరూ కోరుకొండ గాంధీచౌక్ సెంటర్లో చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు పలువురు రెవెన్యూ ఉద్యోగులు, వివిధ సంఘాల నాయకులు, పలువురు ప్రజా ప్రతినిధులు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు సూరిశెట్టి కుటుంబరావు, వీఆర్‌ఏ సంఘ నాయకులు, వీఆర్‌ఏలు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ, శాస్త్రి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి



**రాజమహేంద్రవరం, అక్టోబర్ 02, విశ్వం వాయిస్ న్యూస్ :** మహాత్మా గాంధీ, మాజీ ప్రధాన మంత్రి లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. గాంధీ, శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి వారి సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, సేవా మార్గాలు నేటి తరానికి ఆదర్శప్రాయమని నాయకులు పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్య సాధనలో గాంధీ చేసిన కృషిని, దేశ నిర్మాణంలో లాల్‌బహదూర్ శాస్త్రి అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు. వారి ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, మాజీ మంత్రి తానేటి వనిత, రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి గూడూరి శ్రీనివాస్, జిల్లా పరిశీలకుడు తిప్పల గురుమూర్తిరెడ్డి, నక్కా రాజబాబు, గిరజాల బాబు, తాడాల చక్రవర్తి, అంగాడ సత్యప్రియ, రుఖియా సయ్యద్, దేవులపల్లి సరిత, వెలగల కళ్యాణిరెడ్డి, వాసంశెట్టి శ్రీను, కొల్లి నాని, వైఎస్ కుమార్, జాల సత్యనారాయణ, ఇమామ్ బాబ్జి, బీదం రాజు, చోళ్లంగి సత్యగిరి, దాసరి ధర్మ, కోటిపల్లి రవి, చిలుకూరి రామకృష్ణ, పుచ్చా గోవింద్‌రెడ్డి, మీగడ గంగాధర్, రూంకాని రవి, గెడ్డం శ్రీను, పుచ్చా ప్రసన్నకుమార్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్న కొండేపూడిలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సమక్షంలో

# జనసేనలోకి భారీగా చేరికలు



**సీతానగరం, అక్టోబర్ 02, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజానగరం నియోజక వర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సమక్షంలో సీతానగరం మండలం చిన్నకొండెపూడి గ్రామానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, యువత రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే బత్తుల బలరా మకృష్ణ జనసేన కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వా నించా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తు ల బలరామకృష్ణ .మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యా ణ్ నాయకత్వంలోప్రభుత్వం చేపడు తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్ర మాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి నాయకులు జనసేన వైపు వస్తున్నారని తెలిపారు. చినకొండె పూడి గ్రామానికి చెందిన యువత, నాయకులు పెద్ద సంఖ్యలో పార్టీ లోకి రావడం నియోజకవర్గంలో జనసేన బలానికి నిదర్శనమని పేర్కొ న్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాలను నమ్మి, ప్రజా సేవకు ముందుకు వచ్చిన ప్రతీ ఒక్కరికీ పార్టీలో తగిన ప్రాధాన్యత ఉంటుం దని, గ్రామంలోని ప్రజల సమ స్యల పరిష్కారానికి, చిన కొండెపూడి అభివృద్ధికి కొత్తగా చేరిన నాయ కులు, యువత భాగ స్వాములు కావాలని పిలుపునిచ్చారు.పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ప్రజా ధారణ,నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న తీరును చూసి తాము జనసేనలో చేరామని, రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతా నికి, గ్రామ అభివృద్ధికి శా యశక్తులా కృషి చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్ర మంలో జనసేన పార్టీ మండల, గ్రామ స్థాయి నాయ కులు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముగ్గళ్ళ గ్రామంలో గాంధీ జయంతి



**సీతానగరం, అక్టోబర్ 02, విశ్వం వాయిస్ న్యూస్ :** సీతానగరం మండలం ముగ్గళ్ళ గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో టీడీపీ ఎన్నికల అబ్జర్వర్, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (రుడా) చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్య క్షులు,రాజానగరం నియోజ కవర్గ తెలుగు దేశం పార్టీ ఇన్‌చార్జ్ బొడ్డు వెంకట రమణ చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మాగాంధీ అందించిన సేవలను, ఆయన అనుస రించిన సత్యం,అహింసా మార్గాలను స్మరించుకున్నా రు.గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్య కర్తలు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# గ్రామస్తుల ఆధ్వర్యంలో నరేష్‌కి చిరు సత్కారం



**కోరుకొండ, అక్టోబర్ 02, విశ్వం వాయిస్ న్యూస్ :** మండలంలోని పశ్చిమ గోనగూడెం గ్రామ అభివృద్ధికి సేవలందించిన రెడ్డి నరేష్‌ను గ్రామస్తుల ఆధ్వర్యంలో పలువురు ఎన్డీఏ నాయకులు ఘనంగా సత్కరించారు. శుక్రవారం గోనగూడెం గ్రామానికి ఐదేళ్లపాటు సేవలందించి అందరి మన్ననలు పొందిన నరేష్, అనివార్య కారణాలవల్ల విధులు నుంచి తప్పుకున్నట్టు తెలియజేశారు. దీంతో సచివాలయంలో గ్రామస్తులు, ఎన్డీఏ నాయకులు, సచివాలయం అధికారులకు ప్రజలకు వారాధిగా ఉంటూ ఇన్నాళ్లు సేవలందించినందుకు నరేష్ ను అభినందిస్తూ, పూలమాలవేసి సాల్వో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు రొంగల శ్రీనివాస్, అడపా శ్రీనివాస్, కుచ్చు చల్లారావు,బొమ్ముల గంగరాజు, కొయ్యే సామ్యూల్, పోసియ్య, సెక్రటరీ ఆనంద్ కుమార్, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ ఆశయాలు సమాజానికి ఆదర్శం



**రాయవరం, అక్టోబర్ 02, విశ్వం వాయిస్ న్యూస్ :** సత్యం, అహింస,శాంతి మార్గాలను ఎన్నుకుని సమాజానికి మార్గదర్శిగా, మహాత్మునిగా గాంధీజీ నిలిచారని రాయవరం మండల ఎంపిడీవో కె.వి.ఎస్.ఎస్. సూర్యనారాయణమూర్తి పేర్కొన్నారు. రాయవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.వి.ఎస్.ఎస్. సూర్యనారాయణమూర్తి మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలు, అహింసా మార్గం, సత్యాగ్రహం ద్వారా దేశ స్వాతంత్ర్య సాధనకు ఆయన చేసిన కృషిని స్మరించుకున్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు ఎన్నుకుని మార్గదర్శకంగా నిలవడంతో పాటు, నేటి సమాజానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని, సమాజంలో శాంతి, ఐక్యత, సేవాభావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం మండల పరిపాలన అధికారి వై.ఎస్.ఎన్. గోపాల్, గ్రామపంచాయతీ కార్యదర్శి సుధారాణి, రాయవరం గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఉండవల్లి రాంబాబు, జనసేన నాయకులు దేవిశెట్టి కోటేశ్వరరావులు గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, స్వర్ణ గ్రామ సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొని మహాత్ముడికి ఘన నివాళులర్పించారు.

నిరుద్యోగ యువతకు

# ఉచిత నైపుణ్య శిక్షణ

72వ బ్యాచ్ ప్రారంభం



**రాయవరం, అక్టోబర్ 02, విశ్వం వాయిస్ న్యూస్ :** నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా అనపర్తి ఐటీసీ (ఇండియన్ టొబాకో కంపెనీ), ప్రథమ్ ఎడ్యుకేషన్ స్వచ్ఛంధ సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో 72వ బ్యాచ్ శిక్షణ కప్రారంభించినట్లు వెల్డింగ్ ట్రైనర్ జగదీష్ తెలిపారు. మండల కేంద్రమైన రాయవరంలోని యువతకు శుక్రవారం వివిధ వృత్తి విద్యా కోర్సులపై అవగాహన కల్పిస్తూ, కరపత్రాలు పంచారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ పదో తరగతి పూర్తి చేసిన 18 నుంచి 30 ఏళ్ల మధ్య వయసున్న నిరుద్యోగ యువత స్వయం ఉపాధి పొందేలా వెల్డింగ్, ఎలక్ట్రికల్, హోటల్ మేనేజ్‌మెంట్ తదితర రంగాల్లో మూడు నెలల పాటు ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ కాలంలో యువతకు అవసరమైన వసతి, భోజనంతో పాటు శిక్షణకు సంబంధించిన పనిముట్లు, ఇతర సదుపాయాలను సంస్థ ఉచితంగా కల్పిస్తుందని వివరించారు. శిక్షణ అనంతరం ఆయా రంగాల్లో ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి పొందాలని యువతకు సూచించారు. ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతూ కరపత్రాలను పంపిణీ చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ స్టాఫ్ ఎన్. నాగదుర్గ, సత్యనారాయణ, దివ్యరమణి తదితరులు పాల్గొన్నారు.

# సీతానగరం పీహెచ్సీలో ఘనంగా గాంధీ జయంతి



**సీతానగరం, అక్టోబర్ 02, విశ్వం వాయిస్ న్యూస్ :** సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు పిహెచ్‌సి వైద్యురాలు డాక్టర్. వి.భవాని ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమం నిర్వహిం చడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ భవాని మాట్లాడుతూ సువిశాల భారత దేశ ప్రజలందరినీ ఒక్కతాటిపైకి తెచ్చి అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్రం సంపాదించిన మహాత్మా గాంధీ ని దేశ ప్రజలందరూ చిరస్మరణీయంగా హృదయములో నింపుకొని ఘనమైన నివాళులర్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం పి హెచ్ ఈ ఓ వై.యస్. రా యుడు, పి హెచ్ ఎన్ కె.ఆదిలక్ష్మి, సూపర్వైజర్ లు కె .సుధాకర్, ఎన్. అనురాధ స్టాఫ్ నర్స్ కె.కిరణ్మయి, హెల్త్ అసిస్టెంట్ పి.నందీశ్, ఫార్మసిస్ట్ ఎ.నగేష్, ఎఫ్. ఎన్ ఓ ఎస్ మాధురి, ఎస్.మాధురి, ప్రజలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు

# సరస్వతి విద్యార్థి మనోహర్ ఎంపిక : పెనకటి

మనోహర్‌కు పలువురు అభినందనలు



**కోరుకొండ, అక్టోబర్ 02, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు కోరుకొండ సరస్వతి విద్యానికేతన్ విద్యార్థి మనోహర్ ఎంపికైనట్లు విద్యానికేతన్ అధినేత పెనకటి గంగాధర్ తెలిపారు. శుక్రవారం ఆయన విశ్వం వాయిస్ విలేకరితో మాట్లాడుతూ తమ విద్యార్థి మనోహర్ రాష్ట్రసాయి కబాడీ పోటీలకు ఎంపిక కావడం పట్ల గంగాధర్ హర్షం వ్యక్తం చేస్తూ, తమ విద్యార్థి మనోహర్ ను అభినందిస్తూ, భవిష్యత్తులో క్రీడలతో పాటు చదువులను చక్కగా రాణించి, తమ విద్యా సంస్థకు తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. అనంతరం సాప్ డైరెక్టర్ పేరం రవీంద్రనాథ్, పీఈటి నిఖిత లను కరస్పాండెంట్ గంగాధర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, ప్రిన్సిపాల్ మురళి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

గాంధీకి, నగరపాలక సంస్థలోనూ వినత పత్రాలు అందజేత..



**రాజమహేంద్రవరం, అక్టోబర్ 02, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా, జిల్లాలో అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ), ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జర్నలిస్టుల డిమాండ్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు స్వాతి ప్రసాద్‌ల పిలుపు మేరకు గాంధీ జయంతిని పురస్కరించుకుని మహాత్మాగాంధీకి జర్నలిస్టులు ఘనంగా నివాళులర్పించారు. కార్యాలయాలకు సెలవు కావడంతో.. జర్నలిస్టుల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ముందుగా గాంధీ విగ్రహానికి అందజేసి, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే జిల్లా జాయింట్ సెక్రటరీ మోతా బాల విజయసారథి, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు గోపి తదితరులు మాట్లాడుతూ.. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. జర్నలిస్టుల కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని, వారి భద్రతకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని, జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. అర్హులైన జర్నలిస్టులందరికీ నివాస స్థలాలు మంజూరు చేయాలని, వెటరన్ జర్నలిస్టులకు పింఛన్ సౌకర్యం కల్పించాలని కోరారు. గతంలో ఉన్న విధంగా జర్నలిస్టులకు రైల్వే ప్రయాణంలో 50 శాతం రాయితీని పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సంబంధించిన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి సహకరించాలని కోరుతూ ఏపీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కార్యాలయంలో సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో.. ఏపీయూడబ్ల్యూజే జిల్లా జాయింట్ సెక్రెటరీ మోతా బాల విజయ సారధి, ఏపీడబ్ల్యూజే అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు గంట్రోతు వేణుగోపాల స్వామి(గోపి), కొట్టే మధు, శ్రీపాద పురుషోత్తం కుమార్, దాసరి రామచంద్రరావు (రాము), గుత్తుల మురళి, ఫోటోగ్రాఫర్ బాబి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


విశ్వం వాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
సువర్ణావకాశం
₹99/- లకే మీ ప్రకటన!
స్థానిక వ్యాపారాన్ని పదిమందికి పరిచరుం చేయండి! అత్యంత తక్కువ ధరకే క్లాసిఫైడ్స్.
ఇల్లు అమ్మకాలు / అద్దెలు
వాహనాల అమ్మకం
ట్యూషన్ & & విద్య
ఉద్యోగ అవకాశాలు
సర్వీసు& రిపేర్లు
ఇతర ప్రకటనలు
ఎందుకు విశ్వం వాయిస్?
అత్యంత తక్కువ ధర (₹99 మాత్రమే)
కాకినాడ పరిధిలో విస్తృత ప్రచారం
సోషల్ మీడియాలోనూ ఉచిత ప్రమోషన్
ఇప్పుడే సంప్రదించండి: 9246033999, 7579339999 9246033999 కాకినాడ కార్యాలయం

### ఓటీటీలో ట్రెండ్ అవుతోన్న

# రేణూ దేశాయ్ 'కాశీ మజిలీ'..

## గుండెను తాకే ఈ పాట విన్నారా?



ఇటీవలే ఓటీటీ వేదికగా విడుదలైన 'కాశీ మజిలీ' అనే చిత్రం ఇప్పుడు టాప్ లో ట్రెండ్ అవుతోంది. ఇందులో అత్యంత ఆసక్తికరమైన విశేషం ఏమిటంటే.. ఈ చిత్రాన్ని తెరకెక్కించిన దర్శకుడు డి. యమునా కిశోర్ గారే స్వయంగా ఈ పంక్తులను రాసి, పాడటమే కాకుండా, ఓ ప్రత్యేక కేమియో వేషంలో కనిపించి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. సాధారణంగా కాశీ వెళ్లొచ్చిన వాళ్లు.. "కాశీలో అది వదిలిపెట్టాం, ఇది వదిలిపెట్టాం" అని చెబుతుంటారు. కానీ దర్శకుడు యమునా కిశోర్ గారు కాశీని చూసిన కోణం చాలా లోతైనది. "కాశీ మన నుంచి ఏమీ తీసుకోదు.. మన గుండెల్లో ఉన్న బాధను మాత్రమే తీసుకుంటుంది, తిరిగి మనకు స్వచ్ఛమైన సంతోషాన్ని ఇస్తుంది" అనే ఒక అద్భుతమైన తాత్విక థీమ్‌తో ఆయన కాశీ మజిలీ సినిమాను మలిచారు. మనిషి అంతరంగాన్ని ఆవిష్కరించే ఈ గొప్ప ఆలోచనే నేడు విమర్శకుల ప్రశంసలు అందుకుంటోంది. తన 'డ్రీమ్ మర్చంట్స్' సంస్థ ద్వారా ఇప్పటివరకు 600కు పైగా అడ్వర్టైజ్‌మెంట్‌లను (యాడ్ ఫిల్మ్స్) రూపొందించిన అపారమైన అనుభవం దర్శకుడు డి. యమునా కిశోర్ గారి సొంతం. నిరంతరం గ్లామర్, హంగులతో కలర్‌ఫుల్‌గా ఉండే ఆ యాడ్ ప్రపంచం నుంచి కాసేపు బయటికి వచ్చి.. పూర్తిగా ఆధ్యాత్మిక వాసనలు గుబాళించేలా, మనసుకు హత్తుకునేలా ఈ సినిమా తీయడం ఆయనలోని అసలైన సృజనాత్మకతకు, వైవిధ్యానికి నిదర్శనం. రేణు దేశాయ్, శంకర్ ఇందుచూడన్ ప్రధాన పాత్రల్లో సహజమైన నటనతో ఆకట్టుకున్న ఈ సినిమా కోసం, దివంగత మహాకవి శ్రీ సిరివెన్నెల సీతారామశాస్త్రి గారు రాసిన ఒక అపురూపమైన పాటను ఉపయోగించారు. కథలోని ఆత్మను ప్రేక్షకుడి గుండెల్లోకి చేర్చడానికి సిరివెన్నెల గారి సాహిత్యాన్ని ఎంచుకోవడం, దానికి డా. జోశ్యభట్ల గారి సంగీతాన్ని జోడించడం యమునా కిశోర్ గారి ఉన్నతమైన సాహితీ, సంగీత అభిరుచికి అద్దం పడుతోంది. అద్భుతమైన కాశీ అందాలు, వాటిని తెరపై ఆవిష్కరించిన యమునా కిశోర్ గారి టేకింగ్, విభిన్నమైన ఒక ప్రేమ కథకు కాశీ ఆధ్యాత్మికతను జోడించిన తీరు ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణ. ప్రతి ఫ్రేములోనూ కనిపించే యమునా కిశోర్ గారి తాలూకు విజువల్ ఆస్థటిక్స్, ఫ్రేము ఫ్రేములోనూ తొణికిసలాడే ఆధ్యాత్మికత ఈ చిత్రాన్ని ఒక దృశ్యకావ్యంలా నిలబెట్టాయి. కళ్యూరి జగదీష్ కుమార్ నిర్మాణంలో, రాణా ఛాయాగ్రహణం, మీర్ కూర్పు తోడవ్వగా.. దర్శకుడు డి. యమునా కిశోర్ గారి బహుముఖ ప్రజ్ఞకు, ఆయన క్రియేటివ్ విజన్‌కు నిలువెత్తు సాక్ష్యంగా నిలిచిన ఈ 'కాశీ మజిలీ' ఇప్పుడు విమర్శకుల ప్రశంసలు అందుకుంటూ ఇంటర్నెట్‌లో హల్చల్ చేస్తోంది.

# 'నాకు పిల్లలు వద్దు..'

## నటి వరలక్ష్మి శరత్‌కుమార్ షాకింగ్ నిర్ణయం



నటి వరలక్ష్మి శరత్‌కుమార్ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన కీలక విషయాన్ని వెల్లడించారు. తనకు, తన భర్త నికోలాయ్ సచ్‌దేవ్‌కు పిల్లలు వద్దని స్పష్టం చేశారు. పిల్లలను కనాలంటే తల్లిదండ్రులు మానసికంగా, భావోద్వేగంగా సిద్ధంగా ఉండాలని, సిద్ధంగా లేకపోతే పిల్లలను కనకపోవడమే బాధ్యతాయుతమైన నిర్ణయమని ఆమె అన్నారు.. నటి వరలక్ష్మి శరత్‌కుమార్ గురించి ప్రత్యేకంగా చెప్పవల్సిన అవసరం లేదు. తనదైన నటనతో సినీరంగంలో ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. ఓ వైపు నెగెటివ్ షేడ్ క్యారెక్టర్లు చేస్తూనే.. మరోవైపు లేడీ ఓరియంటేడ్ సినిమానాల్లోనూ అలరిస్తున్నారు. పలు చిత్రాల్లోని పవర్‌ఫుల్ పాత్రలతో తెలుగు ప్రేక్షకులకు ఆకట్టుకున్న కోలీవుడ్ నటి వరలక్ష్మీ శరత్‌కుమార్ తన వ్యక్తిగత జీవితంపై తాజాగా పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇంతకీ ఏమన్నారంటే.. పిల్లలు కనడం, కనకపోవడం అనేది ప్రతి దంపతులు తమ వ్యక్తిగత పరిస్థితులు, అభిప్రాయాల ఆధారంగా తీసుకునే నిర్ణయమని నటి వరలక్ష్మి శరత్‌కుమార్ అన్నారు. తనకు పిల్లలు వద్దని, తన భర్త నికోలాయ్ సచ్‌దేవ్ కూడా ఇదే అభిప్రాయంతో ఉన్నారని ఆమె తెలిపారు. తాము తీసుకున్న ఈ నిర్ణయాన్ని ఆమె మంచి పేరెంటింగ్ నిర్ణయంగా అభివర్ణించారు. 2024లో ముంబైకి చెందిన వ్యాపారవేత్త నికోలాయ్ సచ్‌దేవ్‌ను వివాహం చేసుకున్న నటి వరలక్ష్మి.. ఇటీవల వీజే భరణి సురేష్‌తో ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత నిర్ణయం గురించి మాట్లాడారు. వ్యక్తిగతంగా నాకు పిల్లలు కనడం ఇష్టం లేదు. నేను కనలేనని కాదు.. నాకు పిల్లలు వద్దు. ఇది చాలా స్పష్టమైన ఎంపిక. నా భర్తకు కూడా పిల్లలు వద్దు అని ఆమె తెలిపారు. తన భర్తకు గత వివాహం నుంచి ఇప్పటికే ఒక కుమార్తె ఉందని వరలక్ష్మి చెప్పారు. ఆమెను తాను ఎప్పుడూ తన కూతురిగానే భావిస్తానని తెలిపారు. తమ వద్ద ఉన్న రెండు కుక్కపిల్లలను కూడా పిల్లల మాదిరిగానే చూసుకుంటామని పేర్కొన్నారు. పిల్లలు వద్దనుకోవడం పూర్తిగా తమ వ్యక్తిగత నిర్ణయమని, ఈ విషయంలో ఇద్దరి ఆలోచనలు ఒకేలా ఉన్నాయని ఆమె స్పష్టం చేశారు. పేరెంటింగ్ అనేది ఎంతో బాధ్యతతో కూడుకున్న విషయమని వరలక్ష్మి అభిప్రాయపడ్డారు. మీరు సిద్ధంగా లేకపోతే పిల్లలను కనకండి. అది మంచి పేరెంటింగ్ నిర్ణయం అని నేను అనుకుంటున్నాను అని ఆమె పేర్కొన్నారు. పిల్లలు వద్దని ఎంచుకోవడంపై సైకోథెరపిస్ట్, రిలేషన్‌షిప్ బ్రేక్‌త్రూ కోచ్ డెల్నా రాజేష్ కూడా స్పందించారు. తల్లిదండ్రులు కావాలా వద్దా అనేది ప్రతి వ్యక్తి స్వయంగా ఆలోచించి తీసుకోవాల్సిన నిర్ణయమని ఆమె అన్నారు. తరతరాలుగా ముఖ్యంగా మహిళలకు విద్య, ఉద్యోగం, వివాహం తర్వాత పిల్లలు కనడం జీవితంలో సహజమైన తదుపరి దశగా సమాజం భావిస్తోందని డెల్నా చెప్పారు. అయితే తల్లిదండ్రులు కావాలా వద్దా అనే ప్రశ్నకు కూడా వ్యక్తిగత ఎంపికగా స్థానం ఉండాలని ఆమె వివరించారు. ఒక బిడ్డను పెంచడం కేవలం ఆర్థికంగా అవసరాలను తీర్చడం మాత్రమే కాదని డెల్నా అన్నారు. పేరెంటింగ్‌కు సమయం, సహనం, భావోద్వేగ లభ్యత, స్థిరత్వం, జీవనశైలిలో మార్పులు అవసరమవుతాయని చెప్పారు. పిల్లలు వద్దని కోరుకోవడం అంటే తాము చెడ్డ తల్లిదండ్రులు అవుతామని భావించడం కాదని, కొందరు వ్యక్తులు తాము కోరుకునే జీవితం గురించి స్పష్టంగా ఆలోచించి ఈ నిర్ణయం తీసుకుంటారని ఆమె వివరించారు.

# ఆసియా క్రీడలు.. పాక్‌పై 'స్వర్ణం' నెగ్గాలంటే.. భారత్‌కు 'స్పిన్నే' కీలకం

ఆసియా క్రీడల్లో పసిడి పతకం సాధిస్తుందని భారత క్రికెట్ జట్టుపై భారీ అంచనాలే ఉన్నాయి. ఇక ప్రత్యర్థి కూడా పాకిస్థాన్ కావడంతో శనివారం జరగబోయే మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అనిశ్చితికి మారుపేరైన పాక్ క్రికెట్ జట్టు.. ఆడేది భారత్‌తో అనగానే సర్వశక్తులూ ఒడ్డి పోరాడుతుంది.

**బ్యాటింగ్ అత్యంత కీలకం**

శ్రీలంకతో సెమీస్ మ్యాచ్‌ను చూశాక.. నిషిన్ మైదానంలో బ్యాటింగ్ ఎంత కష్టమో తెలిసొచ్చింది. ఇషాన్ కిషన్, వైభవ్ సూర్యవంశీ రాణించడంతో సరిపోయింది. మిగతా బ్యాటర్ల నుంచి పెద్దగా సహకారం లేదు. మరోవైపు మన ప్రధాన బౌలర్లూ శ్రీలంకను బెంబేలెత్తించారనుకోండి. కానీ, బ్యాటింగ్‌లో మెరుగు కాకపోతే పాకిస్థాన్‌తో ప్రమాదం తప్పదు. ఇప్పుడు ఫైనల్‌కూ అదే వేదిక. కానీ, ఏ పిచ్‌ను వాడతారో తెలియదు. కానీ, అన్ని పిచ్‌లూ ఒకేలా ఉంటాయని టీమ్‌ఇండియా ఆటగాడు అక్షర్ పటేల్ వ్యాఖ్యానించాడు.

**స్పిన్‌ని ఎదుర్కొంటేనే..**



నిషిన్ పిచ్‌పై స్పిన్ తీవ్ర ప్రభావం చూపిస్తుంది. సెమీస్‌లో భారత్ జస్‌ప్రీత్ బుమ్రా ఒక్కడినే ప్రధాన పేసర్‌గా తీసుకుంది. స్పిన్నర్లు హవా చూపిన ఈ పిచ్‌పైనా బుమ్రా వికెట్లు తీయడం భారత్‌కు పెద్ద ప్లస్‌పాయింట్. పార్ట్‌టైమ్ స్పిన్నర్ అభిషేక్ శర్మ కూడా రెండు వికెట్లు తీసి సత్తా చాటాడు. ప్రస్తుతం అతడు హ్యాట్రిక్ మీదున్నాడు. లంకపై చివరి రెండు వికెట్లను వరుస బంతుల్లో పడగొట్టాడు. అందుకే, స్పిన్‌ను కాచుకొని ఆడితేనే విజయం దరిచేరుతుంది. ఫైనల్‌లోనూ భారత్ దాదాపు ఇదే కూర్పుతో దిగే అవకాశం ఉంది.

**పాకిస్థాన్ పరిస్థితేంటి?**

టీమ్‌ఇండియాను చూస్తే.. ఇది కచ్చితంగా బెస్ట్ టీమ్ అని అర్థమవుతుంది. కానీ, ఇప్పుడున్న పాకిస్థాన్ జట్టును అంచనా వేయాలంటే కష్టమే. ఆసియా క్రీడల బరిలోకి దిగిన ఆ జట్టులో కొత్త వాళ్లే ఎక్కువ. దీంతో వారు ఎలా ఆడతారనేది భారత ప్లేయర్లు గమనించాలి. అనవసరమైన భావోద్వేగాలకు పోకుండా నియంత్రణతో ఆడితేనే పాక్‌ను మట్టికరించి స్వర్ణం నెగ్గొచ్చు.

**వీరంతా రాణిస్తే..**

సెమీస్‌లో అభిషేక్ శర్మ, సంజు శాంసన్ పెద్దగా పరుగులు చేయలేదు. పాక్ స్పిన్నర్లు బ్రార్ అహ్మద్, సుఫియాన్ మోకిమ్‌ను ఎలా ఎదుర్కొంటారనే దానిపైనే భారత విజయావకాశాలు ఆధారపడి ఉంటాయి. సైమ్ అయూబ్, అరాఫత్ మిన్హాస్ పార్ట్ టైమ్ స్పిన్‌తో ఇబ్బంది పెడతారు. తిలక్ వర్మ, శివమ్ దూబే కూడా పరుగులు చేయలేక విఫలమయ్యారు. ఫైనల్‌లో ఆ లోటును తీర్చే ప్రయత్నం చేయాలి.




### ఆసియా క్రీడల ముగింపు వేడుకలు..

# పతాకధారిగా నీరూ దాండా



ఆసియా గేమ్స్ ముగింపు వేడుకలు ఆదివారం నగోయాలో జరగనున్నాయి. ఈ వేడుకల్లో భారత పతాకధారిగా షూటర్ నీరూ దాండా వ్యవహరించనున్నారు. ఆసియా క్రీడల్లో ఆమె రెండు స్వర్ణ పతకాలు, ఓ రజత పతకాన్ని గెలుచుకొని దేశానికి గర్వ కారణంగా నిలిచారు. భారత మహిళల పతాకధారిగా నీరూ దాండాను ఎంపిక చేసిన విషయాన్ని డిప్యూటీ చెఫ్ డి మిషన్ అంజలి భగవత్ ధ్రువీకరించారు. ప్రస్తుతం భారత్‌లో ఉన్న నీరూ ముగింపు వేడుకల కోసం శనివారం ఉదయం నగోయాకు తిరిగి వెళ్లనున్నట్లు తెలిపారు. అయితే, పురుషుల తరఫున పతాకధారి ఎంపికపై శనివారం నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. మహిళల వ్యక్తిగత ట్రాప్ విభాగంలో స్వర్ణ పతకం సాధించి, ఆసియా క్రీడల్లో ట్రాప్‌లో పతకం గెలిచిన తొలి భారత మహిళా షూటర్‌గా నీరూ రికార్డు సృష్టించారు. మహిళల ట్రాప్ షూటింగ్ టీమ్ ఈవెంట్‌లో రజత పతకాన్ని దక్కించుకున్నారు. ఆ బృందంలో ఆమెతో పాటు ఆషిమా అహ్లావత్, మనీషా కీర్ ఉన్నారు. ట్రాప్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో కైనన్ చెనాయ్‌తో జతకట్టి మరో స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకొని, దేశానికి మూడు పతకాలు అందించారు.

# ఆసియా క్రీడలు.. భారత్ పసిడి 'పట్టు'.. గోల్డెన్ 'పంచ్'

ఆసియా క్రీడల్లో పదమూడో రోజు భారత్‌కు పసడి పతకాల పంట పండింది. బాక్సర్లు, రెజ్లర్లు అదరగొట్టడంతో ఇవాళ నాలుగు గోల్డ్ మెడల్స్ భారత్ సొంతమయ్యాయి. ఆర్చరీలోనూ ఓ బంగారు పతకం వచ్చింది. దీంతో పతకాల పట్టికలో భారత్ ఐదో స్థానానికి చేరుకుంది. తొలుత లవ్లీనా మొదలు పెట్టగా.. తాజాగా పర్వీన్, సుజీత్, అంకుష్ సత్తా చాటారు. కేవలం అర గంట వ్యవధిలో భారత్ మూడు స్వర్ణాలను నెగ్గింది. ప్రస్తుతం భారత్ ఖాతాలో 75 పతకాలు ఉండగా.. వీటిలో 15 స్వర్ణాలు, 25 రజతాలు, 35 కాంస్యాలు ఉన్నాయి.

**తొలుత లవ్లీనా.. ఆ తర్వాత పర్వీన్**

భారత మహిళా బాక్సర్లు లవ్లీనా, పర్వీన్ హుడా బంగారు పతకాలు గెలిచారు. తొలుత 75 కేజీల విభాగంలో చైనాకు చెందిన బావో జియిని లవ్లీనా ఓడించింది. దీంతో ఆసియా క్రీడల్లో బాక్సింగ్ విభాగంలో స్వర్ణం సాధించిన రెండో భారత మహిళా బాక్సర్‌గా నిలిచింది. తర్వాత 65 కేజీల విభాగంలో పర్వీన్ చైనీస్ తైపీ బాక్సర్ నీన్ చిన్ చెన్‌ను 3-2 తేడాతో ఓడించింది. పురుష బాక్సర్ అంకుష్ 80 కేజీల విభాగంలో అదరగొట్టాడు. ఫైనల్‌లో 4-0 తేడాతో తన ప్రత్యర్థి దక్షిణ కొరియాకు చెందిన కిమ్ మిన్‌సూయింగ్‌పై విజయం సాధించాడు.

**రెజ్లింగ్‌లో సూపర్ పట్టు..**



రెజ్లర్ సుజీత్ సూపర్ పట్టుతో బంగారు పతకం సొంతం చేసుకున్నాడు. ఆరంభంలో ఒలింపిక్ ఛాంపియన్, తజకిస్థాన్‌కు చెందిన కుదీవ్ పైచేయి సాధించాడు. ఆ తర్వాత సుజీత్ పుంజుకొని.. తజికిస్థాన్ రెజ్లర్‌ను దెబ్బ కొట్టాడు. చివరికి 10-9 తేడాతో సుజీత్ పైచేయి సాధించి స్వర్ణం గెలిచాడు.

**సెపక్‌తక్రాలో కాంస్యం..**

భారత సెపక్‌తక్రా జట్టుకు కాంస్య పతకం వచ్చింది. సెమీస్‌లో భారత్‌పై జపాన్ విజయం సాధించింది. దీంతో ఆ జట్టు ఫైనల్‌కు చేరుకుంది. సెమీస్‌కే పరిమితమైన భారత్ కాంస్యంతో సరిపెట్టుకుంది. ఇవాళ మహిళా హాకీ ఫైనల్ జరగనుంది. షెడ్యూల్ ప్రకారం 3.30 గంటలకు మొదలవ్వాలి. కానీ, జట్టు వచ్చే దారిలో రోడ్డు ప్రమాదం కారణంగా.. 45 నిమిషాల ఆలస్యంగా ప్రారంభం కానుంది.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com